



జ్ఞాన యోగం


పాటలు,కీర్తనలు

వేదాంత తత్వాలు









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010002242

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in




అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

"బ్రాంతి మూలం"

1. కీర్తన

1. బ్రాంతి మూలం, జాగత్ కారణమురా, వాంతిమూత్రాప్రకీసాణులనరా, కాంతి యేకాంతమని, బ్రాంతే ప్రాపంచయాని, అంతే దీనంతూరాయాని, యింతరు మిక్కిలి లేదూయాని, బ్రాంతి మూలం జాగత్ కారణమురా వాంతిమూత్రాప్రకీసాణులనరా.

2. యెంతో దీనర్థమాని సమ్మురా, కొంతకాలం గురుయింట చేరి యుండరా, పంతము లేకాను గురుచెంతను విడువాక మానసెంతో సంతోషమొంది, అంతేనీ ఫలితమాని, బ్రాంతి మూలం జాగత్ కారణమురా, వాంతిమూత్రాప్రకీసాణులనరా.

3. వాతపిత్రాపెత్యాదులానినమ్మురా, మూత్రదేహం యెముకాలనార మూలురా, జాతిలేదూ, దీనంతు తెలియపోదు — యీ వింతలన్ని కాదు, పంతాము లేకపోదు — బ్రాంతి మూలం.

4. జాతినీతి లేకయున్న దేదో చూడరా—నూతికెగువను కూతాలు వేసె డేదర, కోతుల మూకనరా, నాతియున్నాదిరా ధాత మొరవినుర, మోత్రిత, మోగ్రిగునురా, బ్రాంతి మూలం.

5. అతుకుల దేహాదులాని నమ్మురా, గతికి త్రోవ లేక మతులు చెడి పోయెర, హితులు స్నేహితులు, సతినిగూడి సమ్మతులు, మతులు లేని బలవంతులు, స్తితిని యెరుగ ధీమంతులు, బ్రాంతి మూలం.

6. కూతలేనికురవ్రాడు నీలోచూడరా, మాతశక్తి బీజాయుమాని నమ్మురా, ఖ్యాతిగాను, భూమండలంబులోను, యీతీరుగ సినపోను, వాస్త్రాము దెలసిరాను బ్రాంతి మూలం.

7. మాత బొబ్బిలి పురమందు యుంది చూడరా, భూతం వక్కటాని, గురుతు దేలిబోకుర, సతికి పతియునని, మతులు జెడి సతియునని, కీర్తి వాహించి రామమూర్తి గురుని శిష్యుడని, బ్రాంతి మూలం, జాగత్ కారణముర.

యిదిరా తక్కాని మార్గమంబి

2. తత్త్వమం

1. యిదిరా, తక్కాని మార్గము, పెద్దలు నడిచేదదిరా మోక్షపు మార్గము, అదరకను గురి చెదరకను మదినిలిపి సాద్గురుమహిమ దెలసిన, కదల మెదలక యున్న బ్రహ్మము, కానవచ్చును, గురుడు మెచ్చును, యిదిరా తక్కాని మార్గము.

2. తత్త్వాచిత్తులుగావుర, ముక్తమిదందా, సత్యామైనిలచుందిర, అత్తి కోడలు తనందమున గురునత్తి తేదని పొత్తు దెలసును, వృత్తపూజలు వల్ల నీకిది పొత్తమర, పొత్తదుర వినుమ ॥యిదిరా॥

3. యేదీగానిదీ చూడరా, వాదభేదమోదాము లెడబాయర, ఆది అంతము లేని అచలము పాదుకొని బయలంతటున్నది, నాది మోపను సందు మోపను, చూడ శక్యముగాక యున్నది ॥యిదిరా॥

4. నీవ్రాబాయలుగావుర, నీవ్రాలేకాచూడూ, బయలై యుందిర, నీవు నీలో నిజము దెలసిన లేవు జగములు, రావుమెన్నడు ఆవలీవల కేవలాత్మై, నీవు లేకను నిలచి యున్నది ॥యిదిరా॥

5. నమ్మాక నమ్మూనురా, నామాట నివు నమ్మితే చెడిపోవుర, నమ్మినమ్మని శిష్యవర్గము, నమ్మకా చెడిపోవుచుందురు, కర్మ యున్నా బ్రహ్మమంతట కానవచ్చును, అదిగో చూడు ॥యిదిరా॥

6. ముందరా నీవెందుంటిరో, అందున నీవు జెందే ముక్తిని పొందర, యెందు జూచిన అచల మందురు, సందియంబులు దీరకుందురు, ముందు నీవెందుండి వస్తివో ముదముతో గురునడిగి తెలియర, ॥యిదిరా॥

7. వాదాభేదాము లేలరా, సాహాసంద, బోధమోదము జెందర, యేదిలేదని సీమసంబున, కాదు కాదని సర్వమంతట లేదు, నీ, నా, సందుతప్ప, మరేమి లేదని, గురుడు జెప్పెను ॥యిదిరా॥

8. కంటికి మింటికిరా, నిన్నంటాక అంటియున్నది చూడర, అంటి
అంటక, పంట బాయక, మింటజేరిన, అంతరాత్మది, కొంటితనమది
కాదుర, వైకుంటమిదియని చెప్పుచున్నది ॥యిదిరా॥

9. మంత్రము ద్వాదాసిరా, మంత్రములోను, తంత్రముయెర
కాదురా, పంతిముతో గురురామమూర్తిని, చెంత జేరిన వారికందును
చింతదీరె విచారణిదియనే, సంతతము రాజయ్య దాసుడు.

యిదిరా త్రక్కని మార్గమూ, పెద్దలు నడిచేదదిరా మోక్షపు
మార్గము.

మోసపోతివా మనస

3. తత్వము

1. మోసపోతివా, మనస, ఈ విశ్వమంత నీవెగావా ॥మో॥
ఆశచే జన్మించినావు, ఆశచే భ్రమజెందినావు
ఆనలన్ని మోసమాని కోసి గురుని జేరలేవు
దాసాదాసులకెల్లను, దాసుడన నాదంబను, మీాను
దరిశణంబునాకు, యిన్నాళ్లకు ప్రాప్తంబను ॥మో॥

2. పుట్టుగిట్టులు భ్రమచే నీదు, గుట్టు తెలియలేవు పాదు,
త్రట్టిలో పాల్ పెరుగుబోసి పుట్టిలోను గట్టినట్టు,
అట్టినీ దురాశలుచే, పుట్టింటను, మరచితివా,
యిట్టివాడవైన నీవు, పట్టలేవు బ్రింహ్మానికీ ॥మోస॥

3. గర్భనరకమునక భువిని, నిర్భయముగ నిలచియుంటివి,
దబ్బరా, మానవజన్మా, పాట లేరు భువిని నరులు,
ఆబెప్ప యీా జన్మము నాకొద్దని గురువునిగన్న
నిర్భయమని, చెప్పినీకు, నిజమేదో జూపునుర ॥మోసపోతివా॥

4. ఆటగాదు పాటగాదు, మాటలన్ని మూటగాదు, కోటి
కపములకును సాటి ఒక్క గురుని మాటనమ్ము
నాటికినీ జన్మంబని తేటగ తెల్లారునుగదా
బూటక జన్మములన్ని బూడిదపాలే సరగదా ॥మోసపోతివా॥

5. జ్ఞానజ్ఞానములు, విడచి, మానసమున పూజ నిలిపి,
ధ్యానమే నిదానమనుచు, ధన్యులైనవారు యిలను,
పూనికతో గురుసేవట మానక జేసిన తా్సెలును,
యేనాటికి, నీజన్మ, మరిరాదుర యికనున్న ॥మోసపోతివా॥

6. మనసా నీసంకల్పమే, జననమరణమైతిగదా, అనయము
గురుపాదము నీమనసునందు, జేర్చి యుంచె,
జనన మరణములుపోను, మనసా వదిపూను,
కన్నగురువుని జేరీ, జనుమా నీపుట్టింటకు ॥మోసపోతివా॥

7. తల్లిదండ్రులు దారపుత్రులు, యెల్ల బాంధవులెంటరారు,
కలగని, మేల్కని, చూడ, కారణంబు తెలియదాయె,
యిల యీజన్మములన్నీ, కల, లోదోచినబుగ్గ
వలలో చిక్కిన చేపలు, వెల, యింటికి యేగునుర ॥మోస॥

8. కనుమనములు దారపోసి, గనుమా పరిపూర్ణమిపుడు,
జనుమా గురువుని కడకు, అనుమానించక అనుమ,
కనుమనములు నీప్రాణము, గనుమాయిక నాప్రాణము
నేనేనీవాడను నాప్రాణము నీదే భారము ॥మోసపోతివా॥

9. వినుము కరగ్‌పురినివాస అనయము పరమార్థఘోష,
ఘనులు రామమూర్తిగురుని గన్న రాజయదాసుడెపుడు,
అనయము గురుపాదము, నాశిరసందున ధరియించి,
నీనాసందే నిజమని, నమ్మినాను, వరమిమ్ము ॥మోసపోతివా॥

యేదిరా యీజనన మరణావము

4. తత్త్వము

1. యేదిరా యీజనన మరణాము, నిజబోధగనిన, లేదురా యీ మోక్షనరకము, యేదిరా యీజనన మరణము లేదురా పరిపూర్ణ మందున, వేదశాస్త్ర పురాణములు, మతవాదములు విడనాడే వారికి ॥యేదిరా॥

2. భక్తులనుకొని యెగసి పడుదూరు, తరువాత తన గురుయుక్తి దెలియక మోసపోదూరు, భక్తియుక్తులు ముక్తులక్కడ నిక్కముగ తలిదండ్రిలేకను, ఒక్కడై నీలోను బ్రహ్మము పిక్కటిల్లుచు నున్నదంతట ॥యేదిరా॥

3. రుతువు పతనము లేనిదెరుగారు, పతనంబు లోపల యితన మంతట నున్నదెరుగారు, రుతువు పతనము లేదు తనకది, యితనమై పతనంబు లేకను, రతులు వుపరతులకును మీరి గతులు లేకను నున్నదంట ॥యేదిరా॥

4. సంగములో నిస్సంగమెరుగారు, అంగాలింగములూ, సంగతెరుగక భంగపడియేరు, అంగలింగము రెంటి నడుమను సంగమూలేకున్న దెరిగితే, లింగ మిక్కడ భంగమాయెను సంగమక్కడ లేకపోయెను ॥యేదిరా॥

5. తన్ను తెలియక తత్త్వమెరుగారు, తన వారు తనతో తర్లిపోయే బాట ఎరుగారూ, తన్ను దెలసే తత్త్వమక్కడ నున్న యీ జగమంత లేదని, యెన్ని యోనులు బుట్టు జచ్చినాళ్లకును నాజన్మ పావన ॥యేదిరా॥

6. పుట్టుగిట్టులు లేనిదెరుగారు, పుడమంతటున్నది, ఘట్టిగురువుని బట్టి తెలియారు, వుట్టిలో పలత్సట్టి యున్నది, త్సట్టిలో గురుగుట్టు యున్నది, యెట్టివారికి తెలియరానిది, ఘట్టిఘనులకు చిక్కియున్నది ॥యేదిరా॥

7. ఆశపాశలుతోను యుంటూరు, యీసూని కృపయని, దాసులై గురు సూచనెరుగారు, ఆశపాశలుకోసి, గురుకులవాసులై దాసత్వ మొంది, నివాస మిదియని, ఆశవిడిచిన, మోసమెన్నడు లేదు పరముకు ॥యేదిరా॥

8. మంచి గురువుల పంచ జేరారు, సంచితము, దానికి మించియున్న పూర్ణ మెరుగారు, మంచి గురువుల పంచ జేరి సంచితము తొలగించె మార్గము, యెంచితే సంచితము లేదని, మించియున్నా, పూర్ణ మెరిగితే ॥యేదిరా॥

9. తానులేని తత్వమెరుగారు, కానరు భువిలో నేనునేనని ఒలుకు చుందూరు, తాను లేని తత్వమున్నది॥ నేను గురుకులవ సమన్నది, తానుపోను లేక రాజయదాసు వశమైయున్న, డెరిగితే ॥యేదిరా॥

యేదీగాదు

5. తత్వవం

1. యేదీగాదు, నాదీనీదన్న భేదాముగాదు, యేదిగాదు, వేదముగాదు, వేదాంతముగాదు, స్వాంతమందు నాదావాదికాదు, ముందు మంతనము లేనిది అది సిద్ధాంతమనీ మది దగిలిన పండిత, యెందరెందరో, మరెందరైనను, పొందలేరు, అందలేరు, అందానూ ॥యేదిగాదు॥

2. ఆత్మలుగాదు, అనాత్మలుగాదు, ఆత్మనాత్మ వివేకముగాదు, ప్రత్యాత్మ పరమాత్మలుగానిది, నిత్యసచ్చిదానందముగానిది, అంతరాత్మ కేవలాత్మ కావల, అతీతమేదో అది పాండిత్యము ॥యేదిగాదు॥

3. అంగముగాదు, లింగాంగముగాదు, అంగలింగాము రెండూ సంగము కాదు, అంగలింగ సంగమూలు నిజమని, ఒంగమున్నటనుచు తెలియనేరక, సంగరహిత నిస్సంగమె నిజమని, సంసులైన సర్వజ్ఞులు యెరుగును ॥యేదిగాదు॥

4. సతులుగాదు, భూపతులుగాదు, సతులు పతులు రెండు సరసమూగాదు, మతిమంతులైనవారు పతులని, గతికి తోవజూడ బోదురిల్పై, సతిని గూడి యెన్నడైననుండడు, మతిని గురుని కర్పణంబు జేతుస ॥యేదిగాదు॥

5. గురువులుగారు, గురుశిష్యులుగారు, గురువూ శిష్యులు రెండు గురుతులుగారు, గురువు శిష్యులెందరెందరైనను, గురునిగన్నవారు లేరు ధరపై, యిల రామమూర్తిగురు, రాజయదాసుకు బోధ పరచినా బోధ యిదేనని ॥యేదిగాదు॥

యెంచీ గురువులు

6. తత్వము

1. యెంచీ గురువులు శిష్యుని, మనసు సోదించాక, సంచీతములు బోయే, సూచానివ్వరూ, పొంచి, పొంచి గురుని పంచాజేరిన వారని, మంచీ మనసని యెంచీ సూచనలిచ్చేరు, గాంచి శిష్యుని మనసు మంచిది, యెంచి సూచన జేసినామని, కొంచమని యోచించకా గురుచెంత జేరిన వారికందును ॥యెంచీ॥

2. యెన్నెన్నో జన్మము లొచ్చి పోయిన గురునీ, సన్మానించినవానీ జూడ, లేరు, కన్నా గురువుని జేరి నన్ను నేనెరిగుంటే సున్నాయే నాజన్మ, యెన్నాళ్ళకైననూ కొన్ని దినమూలు గురుని సన్నిధి, నున్నవారికి సున్నజన్మము యెన్నరానిది గురుని వాక్యము, లున్న వారికి మోక్షమందును ॥యెంచీ॥

3. సుంరిరాకృత్యములన్నీ పారాదోలినా గురుని, జేరాక సన్ముక్తి ద్వారకాదురా, నేరాము, భారాము, గురుని చెంతను జేర్చి దారా బోసిన గురుడు, దయతోను కరుణించును, వరము లిడి, సిరిసందు గురువులు, హస్తమిడి ప్రామాణకంబని సూడ సుస్థిరంబుగ నీకు నీవే, అస్థిరంబని నమ్ముకు నెను ॥యెంచీ॥

4. శానుపోను లేని రహస్యమున్నది నాలో, పూనికతో గురుని పూజ లొంది, మేనూ నాదను భ్రమచే మురిచేరు కొందారు, తానున్న దెరుగారు, తరముగా జేరికి, నేను నేనని, మేను నాదని, మాన సంబున, గురుని జేరక తాను యెరుగని తత్వమున్నది గానలేరిల పైని పురుషులు ॥యెంచీ॥

5. వాసావార్యిత భావపాశము విడదీసి, దోసిలొగ్గి గురుని వాసమొంది దాసాదాసుడనై మీదాసుడనై మీసేవ, జేసినా వారికి,దోషము లంటావని, ఆశతో మిము గన్నవారికి, దోషములు యడబాపి, పోనని, గాచి బ్రోచిన రామమూర్తిగన్న రాజయ్యదాసు నేలుము ॥యెంచీ॥

శ్రీ

నిండూ పూర్ణమంలోనం

7. తత్వమం

1. నిండూ పూర్ణములోనూ, అండాపిండము లేదని, ఖండితముగ పండితులని యెదర, అండాపిండములోనూ, నిండూగ పరిపూర్ణము అండాబాయక యెప్పుడూ యుండేదని తెలియారు, ముండమోపులు పండితులమని దండి మాటలు, ఆడుచుందురు, దండిగా తనలోను యున్నది నిండు పూర్ణము తెలియజాలరు ॥నిండూ॥

2. సంగాము నిజమాని, భంగామెన్నడు లేదని, సంగూడై నిస్సంగ మెరిగే దెవరు, అంగాలింగము రెండూ, సంగామని పొంగేరు, సంగాములోను నిస్సంగాము దెలియాక, అంగు రంగులు జూచి, భ్రమపడి, చెంగునను వావిళ్లుబాట్టక, లింగముట్టినదాక, సంగము భంగమని తెలియంగజేతురు ॥నిండూ॥

3. సతిపతులిద్దరు, మతిమంతూలనియేరు, అతుకూ బ్రతుకని తెలియరు, గతికీ త్రోవ జూడబోరూ యిలపై నెవరూ, సతిమాట యందు తాసతినిలచీ యుంచును, రతులు వుపరతులకును, మీారిన సమర్థై బ్రిహ్మించు, అంతట యితర వాంచలు లేనివారికి సమ్మతము శ్రీరామనామము ॥నిండూ॥

4. మర్మామై యున్నారు, ఖర్మాము యనియేరు, ధర్మాము దాప్పీ దరిజేరగు. మర్మాము గలవారికి, ఖర్మాయే సిద్ధించు, నిర్మాణ మైనట్టి నిజమేదో దెలసీస, సర్వసంగపరిత్యాజించిన, నిర్మలంబై నట్టి నిజగురు, మర్మమంతయు, నీమకుక్షిలో దర్మమిదియని, జూపి విడుచును ॥నిండూ॥

5. తానన్నతాత్వము, తనలోనే యున్నాది, కానాక ఘనులాయని యనియేరుర, స్వానూబావము లేక, మేనూ నాదనియేరు, తానూ మేనులు రెండు క్లాక్యాని దెలసిన నేనుగానిది, మేనుగానిది, తాను గానిది తత్వామైనది, పూనిగురుకుల వాసుడైతే, స్వానుభవ రాజయ్యదాసుడు నిండూ పూర్ణములోను అండపిండము లేదని, ఖండితమ్ముగ పండితులసియేరుర॥

యిశ్వార సంకల్పా

8. తత్వాము

1. యీశ్వర సంకల్పా మాత్రిము నాయీ జగను, శాశ్వితమని నమ్మరా, యీ విశ్వామంతా, తన విశ్వరూపమని దెలసి, శాశ్వైతై శ్వర్యమును, యీశ్వరు నీకృపగనుమ ॥యీశ్వర॥

2. సత్యస్వరూపుడిల, నిత్యకైలాసమని, ఫొత్తుపరచినదతడు, సత్యమని నిత్యమని ॥యీశ్వర॥

3. స్త్రీ పురుష జాతి రెండు, భ్రాంతి ఒక్కటి యుండు, త్రాసు తక్కెడ నిండ, త్రైపారేసుకపోండు ॥యీశ్వర॥

4. ఆనందరూపము నిత్యానంద మొందునని, తన్నాశ మొందదని, తానే ప్రపంచమని ॥యీశ్వర॥

5. జీవభావానయని, దేవుడే జీవుడని, శివ చైతన్యమని, శృష్టికిదీ, స్పష్టమని ॥యీశ్వర॥

6. కలయందుగన్నట్టి, యిలయందు యీ సృష్టి, వలయందు చేపజిక్కి వెలయింటికేగెనని ॥యీశ్వర॥

7. జ్ఞానికి యిది పట్టు, అజ్ఞానికది పట్టు, సుజ్ఞానులకును బందమోక్షములను, విడెపట్టు ॥యీశ్వర॥

8. యెల్లలోకములన్ని యేలిన ప్రభుడవని, తల్లనీ కృపనాపై, తల్లి మని వెల్లుమని ॥యీశ్వర॥

9. వాసనాగురురాము, దాసరాజియదాస, నీసుదర్శనా మసి దోసివిడి వేడితిని ॥యీశ్వర॥

మనవి యాలించండి

9. తత్వము

1. మనవి యాలించండి, అనయ మా గురు కరుణ కోరకు, మనవి యాలి॥

అన్నవాలిలన్ గన్నవారలని, విన్నవించితిని, పన్నరక్షకులు, యెన్న రాని పరిచయలుజూపి, నేనన్న దేదో, లేకుండజేయు ॥మనవి॥

2. అన్నలారా మీరు విన్నారా యీ యెరుకపోదు, యెన్నటైనా యీ యెరుక, పుట్టుగులు, ఉన్నదాని సమ్మంద మున్నదా, అన్న లారా మీరన్నమాట సున్నపునాకాదా, చెప్పమన్న ॥మనవి॥

3. యెరుకాలేని చోటు, యెరుకాపరచు (మొక్కీ-తి తండ్రి), నరులు
గారు, నారాయణుడని మదిలో జెప్పిన మరుగిడదయ్యా, సురసర
కిన్నెర కింపురుషాదులు, సిద్ధిపొందినా చోటు జూపు ॥మనవీ॥

4. బోదాలెందుకండి, బాధాలులేనిదాయియిమ్మా, సాదన జేసిన
బోదకులంతా మేదినిలోనే మునిగి చెడుదురని, వాదాబేదములు
రెండుకాని, తాసన్నదేదో తత్వంబు జూపు ॥మనవీ॥

5. నీదీనాదీకాని, పదవేదో యెంద్దైనజూపుమా, అందు యిందు,
యెంద్దైన మీకృపను, యెరుకకాని పరచియలు, జూపి, నన్నాదరించి
యీ బోదే నిజమని సాదకులని మేదినిలో వింటి ॥మనవీ॥

6. మాతిగర్భమూన, బూతాలయందు యీ పుట్టుగిట్టుట దాక్షిలోన
యీ జనన మరణ, ప్రవాహ మున్నదని విన్నవించితిని, ఖ్యాతి
వహించిన దాతలు, మీరీ పుట్టుగిటు లేకుండగ చేయు ॥మనవీ॥

7. దాసులంతా జేరి, యీసునీకృపగోనిడి మీరు, దాసులంత,యీసూని
యెరుగ నీవాసము దెలియక మోసంబవునని, దాసదాస తద్దావా
రాజయ్యదాసు వద్ద సివాసము దెలియు॥ మనవి యాలించండి
అనయము గురు కరుణ కొరకు ॥మనవీ॥

అంతా దేరా

10. తత్వము

1. అంతా జేరా, మంతాన మంత చింతలులేని ॥దంతరేరా॥
చెంతానున్నాదీయది, చింతచే గనువది, పంతముంచాకా గురూ
చెంతసూజేరాకది, సంతతిమున గురుని పాదతీర్థము, మంతసమును
సేవించిన జెవరు, పంత ముంచకా చెంతజేరి శ్రీకాంతుండని
మది గోరిన పండిత ॥అంతా॥

2. వేదమదేరా, వేదాంతమదేర, స్వాంతమందు నాదామదే పోర, అందు యిందు యెందైనజూడ సందైన లేక పరమాత్మయున్నది ముందు గురుని సేవించిన వారిని, సంది లేక సంశయములు వీడును ॥అంతా॥

3. అంగమదేరా, లింగాంగమదేరా, అంగాలింగాము రెండూ సంగమదేరా, అంగలింగసంగమూలు తానని, లింగభంగ మెన్నడైన లేదని, దొంగలార్గురితో గూడినవారికి, దొరుకదు దొరుకదు, బ్రహ్మము ॥అంతా॥

4. సతులాదేర,భూపతులదేరా,సతులు పతులు రెండూ సరసమదేరా సతులు పతులు రతులు సల్పుచుందురు, మతిని గురుని కర్పణంబు చేయరు, గతికితోవ జూడబోరు యిలపై॥ సతిని గూడి సంసారము లుందురు ॥అంతా॥

5. గురువదేరా, గురూ శిష్యులదేరా, గురువు శిష్యులు రెండు, గురుతులదేరా, గురువు శిష్యులెందరెందరైనను, గురుతు లేని గురువు శిష్యులెందుకు, మరుపు తెరుపు లేని మార్గమిది యని, నిరతము రాజయ్య దాసుని మరువక ॥అంతా॥

కానరాడే

11. తత్వము

1. కానరాడే, తన్ను గన్న గురుడు నాకు, కానరాడే అహాహా దైవమా కానారాడే॥

2. నన్ను నేను యెరుగకున్న యున్నదేదో తెలియదన్న, కన్న గురుని జేరమన్న, పన్ని రక్షక దయనునున్నా ॥కానరాడే॥

3. మానవా జన్మము మనము, కానము యిక యెన్నడైన, దానమూ యీమేను గురుని దానములో నుండుటకును ॥కానరాడే॥

4. కాలము వృథాయె నాకు, మూలమేదో తెలియదాయె, ఆలిపిల్లలు పొందునాకు యిలా గురుని చాలా వేడిన ॥కానరాడే॥

5. కాయమూ మాయామయమనక, బాయకా సంసారమంటిని, హాయిగా గురుసేవనా కుపాయమేదో తెలియదాయె ॥కానరాడే॥

6. పిత్తపైత్యమూలు మేనిది, వాతగతిని జేరెననుక భూతలమున గురుడు దయను, ధాతలుందరి జేర్చెదరని ॥కానరాడే॥

7. దాస,దాస, దాసుడనై, దాస హృదయ నివేసుడనై, మోసమూ లేనీ దాస రాజయ్యదాసు నేలుము ॥కానరాడే॥
తన్ను గన్న గురుడునాకు ॥కానరాడే॥

యేఁదిరా జననామం

12 తత్వము

ఆదితాళం (ఆనందభైరవి)

1. ఏదిరా జననామూ, లేదు విచారించ, యేదిరా జననము, సాధనా లేక పూర్ణబోధానన్నట్టివాసి కేదిరా జననామము ॥లేదువిచారించ॥

2. సృష్టిస్థితులు లేని, బట్టబయలిదియాని, ఘట్టి సద్గురునీ చేరి గుట్టు గన్నట్టివానికి కేదిరా జననామము ॥లేదు విచారించ॥

3. మిన్నుకాతీతామైయున్న గుహ్యాంబూను, కన్నగురు యుక్తిచే, సన్నా సేతెరవీడు ॥యేఁదిరా జననాము॥

4. క్షరమూక్షరమూలాకు, పరతత్వమైయున్న పరమార్థమెరిగీన, పరిపూర్ణులకు నిపుడు ॥యేదిరా జననాము॥

5. ఆత్మనాత్మకు కేవ, లాత్మనైనట్టి, సూత్రము తెలసీన, వేత్తాలకూ నిపుడు ॥యేదిరా జననాము॥

6. ఆరూచక్రములను, మీరి సాహసార్రం, జేరి జ్యోతిని గూడి
వీరూలైనట్టివారి కేదిరా జననాము॥

7. మృగతృష్ణకలవంటి, జగమూలు ఘనమని, తెలియలేక భ్రాంతిచే
మిగిలేయున్నవారి కేదిరా జననాము॥

8. నాదాలయమగుచున్న, పాదు, దెలసికొని, వాదాములుడిగిన,
నాదూలకూ నిపుడు ॥యేదిరా జననాము॥

9. ఆగారాగు తత్వముల, మీరీ పరిపూర్ణమా దారిగనినట్టి
మాపవిమాపడ, వాసులకు ॥యేదిరా జననాము॥

10. పంచకోశములాను, మించి తన్ యయమూనుగాంచూ నాచంచలుని
యెంచా శెక్యముగాని దేదిరా జననాము॥

11. లేనిదీ లేదాని, ప్రానీకతో తెలసీ కానిదీ విడచీస, ఘనులకు
నిపుడు ॥యేదిరా జననాము॥

12. మూలము యేమియులేని లీలాదేహంబాను, కాలాన్నిగలసీన
పాలూ పోవనివాని కేదిరా జసనాము లేదు విచారించ॥

13. యీా వృత్తబయలుతప్ప, యేమి లేదని దెలసి దేవృషై యుంటి
నాధావర్యులకు నిపుడు ॥యేదిరా॥

14. కలగాను, దోచు యీా తెలివి దేహాదూల, తిలకించి, యెరుకాను
తెరవ్రూవీడిన వాని ॥యేదిరా॥

15. దరయందుచూ జీవేశ్వరమందు వలసీనా, వరవిద్యాల, మరువాని
రాజము కేదిరా జననాము॥

గనరా అహర్ణిశమూ

13. తత్వము

శంకరాభరణము (ఆదితాళం)

1. గసరా అహర్నిశమూ, సాద్గురూబోధ, వినరా సంతతమూ, నిజగురూ బోధగనరా నశ్యూతమూ, గనినామారూపాది, కములాదృశ్యము మీరి అనుమానించక నిజగురు బోధగైకొని భక్తిని ॥గనరా అహర్నిశము॥

2. ఎగ్గా మరిపులు లేని, నాద్గురూ హృదయ దేశమంతట నున్నదీ, ఆత్మానాత్మలు, విధము దెల్పిన, ఏదులచే పరిపూర్ణభావంబరసి దెలసిన భక్తులకు గుణ త్రిగుణ రహితంబైన బయలు గనరా ॥గసరా అహర్నిశము॥

3. ఏకమే అద్వితీయము, అహమస్మి, సూన్యంబైన తత్వోపదేశము, గనిన భక్తుల జన్మరహితంబైన తత్వోపాయమిదియని, అతులితంబుగ నిండి నిభిడీకృతము, బట్టాబయలు బ్రహ్మము ॥గనరా అహర్నిశము॥

4. హృదయ గ్రంధిచ్ఛేదము, గురుసన్నిధీని, కనుమ నార్ధభిమానము, దారబోసిన భక్తవరులకు కరతలామలకంబుమోతు, భ్రాంతి రహితంబైన సద్గురు కరుణతో పరిపూర్ణ బ్రహ్మము ॥గనరా అహర్నిశము॥

5. నీవు బయలుగావురా, బయలేనేనని, యెన్నటీ కనుకోకురా, నీవు నేపద్నాల్గు భువనము, లెరుకతో జనువారమానని, సూచనైతే జ్వాల కర్పూరమున ముళ్లక్కనుచు దెలియని, పరబ్రహ్మము ॥గసరా అహర్నిశము॥

6. కలయొడక గురుతును విడువుము, విడచినా తెల్లావారిందిక జన్మము, తిరిగి పుడమిని, పుట్టనని, కడసారి జన్మంబనుచు, తొస్నటుచు కరుణతో పరిపూర్ణుడే గురు గుట్టు దెలిసిన బట్టబయలు ॥గనరా అహగ్నిశము॥

7. దరబొబ్బిలీ పురవాసుడూ, సద్భక్తుడల్లంగ వంశోద్భవుడు గోపాలం హాయుడు, జింపాగ్రిమున, గురు కరుణ ద్వాదశి వాక్యముం కర్థంబు దెల్పిన భక్తజన పరిపూర్ణులకు తద్దాసుడై గొలచేటి బ్రహ్మము ॥గనరా అహర్నిశము॥



అంతాట కేవాలాత్మ

14 తత్వం

కళ్యాణి (అటతాళం)

1. అంతాటా కేవాలాత్మ,పరిపూర్ణాము, అచలామద్బుతబ్రహ్మము పంచభూతము, లెరక దుర్లక్ష్యంబెరగకను తానంతటున్నది, దంట కల్వాలు నాటకను, గురు నభిముఖంబై యున్న బ్రహ్మము ॥అంతాట॥

2. సగుణ నిర్గుణాతీతాత్మై, యేమనారాక, శబ్దరహితంబై యున్నది, కర్మకర్తయు త్రిగుణాబోక్తాగామి గుణముల నంటకను, సాక్షింబై ఘుస్తులనున్న, భక్తుల కదలకను, పరిపూర్ణ బ్రహ్మము ॥అంతాటా॥

3. చిద్వ్యవశరీరం, బ్రహ్మ నేటి వాక్యములచే, రూపురేఖలు లేకను, కదలకను, దశదిశలయందున, అవాఙ్మానస గోచరంబై, జటలు దాల్చిక జపము చేసిన, కబటులకునందకను బ్రహ్మము ॥అంతా॥

4. షడశాస్త్రములకందాకా, నిగమాగమముల, తర్కయుక్తులకందకేకంబై, అచల నిజగురు, బోధగల్గిన, తనకు తానే సూచనై, జ్వాల కర్పూరమును అణగిన, భక్తులకు పరిపూర్ణ బ్రహ్మము ॥అంతాటా॥

5. చిత్తాచిత్తారహితమై, నీలోనీవే, నిన్ను దెలసినయుక్తి దెలియురా
నిన్నునీవే దెలసి భస్మాసురుడు మగ్గిన విధమువలె విన్నణగిపోతే,
తను తాదెల్పేటి వరగురు శిష్యరహితంబైన బ్రహ్మము
॥అంతాటా॥

6. తమ కలిమీ బలములు తమ తోటీ తర్లిపోయ్యేటి, తోర్వా
దెలియక భక్తులై, తమలో మహత్తు గలదని, విర్రవీగుచు జనన
మరణము లెత్తుచును, వేదాంతులము మేమనుచు బల్కె డంబకుల
తెలియకను బ్రహ్మము ॥అంతాటా॥

7. శ్రీధర బొబ్బిలి వరపురవాసుడై అల్లరి వంశోద్భవ గోపాలాం
హయుడానై గురుతెరగక ముడివిడ నేర్పు దెల్పిన భాగవతులకు
దాసుడై సాష్టాంగములతో యిష్టదైవంబనుచు దెలియని పర
బ్రహ్మము ॥అంతాటా॥



యొరుకా మరపులా రెంటినీ

15. తత్వము

కళ్యాణి (అటతాళం)

1. యొరుక మరపుల రెంటినీ, యెరిగిన గురుతూ, గుట్టు దెలసుకు బట్ట
బయలే బ్రహ్మము చూడగ, యీచిత్త బట్టబయలే పరిపూర్ణ
మిదగోర, యెరుక గురుతులు రెండు నొకటై ఏకమై అద్వితీయ
తత్వము, ననగి మెల్లాదిక్కు లంతట పిక్కటిల్లుచు నున్నదే
పరిపూర్ణమిదిర ॥యెరుకా॥

2. చత్త్వా, చిత్తులు రహితాత్మై, త్రిగుణ భోక్తాగామి గుణముల
నంటదుర, పరిపూర్ణ బట్టబయలే, ద్వైదోషరహితముర, నే
మొదట నినుగని మూడు ముక్కలు, నీదు చెవులి మిడి స్తి నీవా
గుట్టు దెలుసుకో బట్టబయలని, పేరు లేకను, దిట్టముగ పరిపూర్ణ
మిదిరా ॥యెరుకా॥

3. అరమరాలేటికీరా నిజగురూ కరుణను బోధా గైకొని తెలియూరా,
తత్వానుసిరహితాత్మబ్రహ్మముర, యేమనరాక, ఖదలక గుపడు
చున్నదిదిగోరా, వాదభేదము లేక, సర్వోపాదులంతట, లేక
బయలు, సూది మోపను సందు లేకను, నిండిసభిడికృతార్థమిదిర
॥యెరుకా॥

4. ఆత్మాతీతం కేవలాత్మిదిర, దేహోన్నాస్తి కాదనినా, యనిశ్రుతి,
సాక్షిదర, ఆ శరీర ఘనులకు రాజమార్గం బిదియనీ నీవు గసరా,
యిది గనిన విదులకు విన్యతెజ సప్రాజ్ఞ వారణ్య రహితముర
చైతన్యంభాన్న మాయలో జేరవలదని కీలు దెలుసుకో, యెరుక
నెరిగిన దాని నుల్లక్కనుచు దెలిసిన పూర్ణుడౌర ॥యెరుక॥

5. సర్వాదార మర్మమిది గనరా, సర్వోత్కృష్ణ బ్రహ్మమిదియని,
నీకు జెప్పితిర, అంతఃపూర్ణ బహిఃపూర్ణాముర పూర్ణకుంభై వా ర్ని
యని శ్రుతి సాక్షిదిర, సర్వశాస్త్రార్థములుగావు, బందమోక్ష
ద్వయముగాదు, సకల చదువులమర్మమిది, సాందీప వాక్యంబనుచు
వెలియర ॥యెరుకా॥

6. పంచ త్రివిధ చతురార్ధ కేవల బట్టబయలందు, నవస ప్త తైలమీ
వర్ణమూలము లేక యున్నదిరా, సద్గురూ కరుణను, విడచి
విడువక బల్కి చూడరా, వారులోరని వాదులాడక, గుట్టు దెలుసుకో
నోరు తెరువక నూరకుండుట, స్పష్టముగ పరిపూర్ణ జలధిలో,
సాలలాడిన పూర్ణుడేర ॥యెరుకా॥

7. వసిష్ట ప్రియదశరద జనకాది వరమునులకోర, సూచన మార్గ
మిపుడూ సాంగోపాంగముగ, కాలాత్రియములందూ మెన్వతా

వాక్యామిగాదు, గురుపుత్రుడై దెలియర, శిష్యుమస్తకమందు హస్తస్పరుష వేదిని స్మరిశ జేసిన తామ్రపరంబైన బంగిని, కరుణతో పరిపూర్ణుడేరా ॥యెరుక॥

8. అదరాక చెదరాకరా, నీమనసందు, నిదురూగ నిలచుందిర, చదువెంతో చదివేవుర, చదువుల మర్మమిదియానిచోకుజూపెర, సదయుడై హృదయంబు లోపల కదులు చున్నది కాదుర అది, ముందున పైన సందులయమై యెందు జూచిన పందులేదుర ॥యెరుకా॥

9. అవని బొబ్బిలి వరపురంబుననూ, అల్లం వంశోద్భవ గోపాలాం హాయుడానై, భవరోగాములు భస్మమై, అవనిలో యీ బోదలు గన్న వారందున్నూ, పాదూప్రిహామైనట్టిగ, పరిపూర్ణాచల బ్రహ్మం బయలే నీవని బోదించితిరా గురువాక్యమిదిర ॥యెరుకా॥



యిదే సమయమని

16. తత్వము

1. యిదే సమయమని సదా గురుని మది, చెదారకో కనిపెట్టుము, సుదారసా గురుమధూరమూనివు, నిదానించి మనసు యందు, ॥యిదే॥

2. గురూకరుణ నివ్వు నిరాకరించక, పరాత్పరుండని వేడుము, ధరా గురు నీమది పరాకు లేకను, నిరాకారుడని యెంచుము ॥యిదే॥

3. కామాదులనుబడి, సోమారివై చెడి, నీమాము లేకను చెడకుము, రామానామమని నీమాముంచి తన, కామాదులను పడాగొట్టుము, ॥యిదే॥

4. కల్లాకాలమిది, యెల్లాకాలమని పొల్లా జగంబని తెలియుమీ, యిల్లా వల్లు తన యిల్లాలు లేదని,మళ్లీ మళ్లీ గురు జేరుమ॥యి దే॥

5. నిన్నూ నన్నూ గన్నవాడు గురుడని, యెన్నో విధంబుల వేడుమ, తన్నూ తానుగాని, సున్నాజన్మమని, యున్నదాన్ని కనిపెట్టుమ ॥యి దే॥

6. హద్దూ దెలసి గురు వద్దను విడువక, మద్దూపాదమని, నమ్మ్మమ యిద్దారేకమై రద్దూ ప్రపంచము, వద్దానున్నదాన్నోదులుమ ॥యి దే॥

7. అంగాలింగములు సంగాముస్నదని, భంగాము లేదని నమ్మ్మమ, సంగములో నిస్సంగము దెలసిన భంగము లేదని, నమ్మ్మమ ॥యి దే॥

8. రాధారుక్మిణికిది, బోదాకృష్ణుడయని, వా దాటీతమని నమ్మ్మమ, వాదాము విడచి, గురు పాదాము నిజమని, బోదలందు మన సుంచుమ ॥యి దే॥

9. గోరాఖర్మములు పారాదోలి, గురు నీరాజాక్షులని నమ్మ్మమ, పరాతు లేకను నిరాకరించిక, దరా రాజయ్యాను నమ్మ్మమ ॥యి దే॥

గా న లే రు ర
17 త త్వ ము

1. గాన లేరుర, కన్నగురుని కరుణ లేక, గాన లేరుర, గాన లేరు కన్న గురుని,పూన లేరు గురుని సేవ, మాన లేరు సంసారము, మర్మమేదో తెలియబోరు, దానాధర్మములందురు, దానము వేదో తెలియరు తను మనములు గురున కర్పణ అనయము పరమార్థమని ॥గాన లేరు॥

2. మట్టితనువు, వట్టిదనక, ఘట్టిగా పూజాలు జేతురు, నిష్టలన్ని నష్ట మనక, స్పష్టముగను, శృష్టే నిజమని, వట్టిదిరా యీ సంసారము, శృష్టికిమూలము దెలసిన, యిష్టా యిష్టముగానిది, నష్టము లేకున్న దనక, కన లేరుర కన్నగురుని కరుణ లేక ॥గాన లేరు॥

3. దానమూ యీామేను గురుని, నిదానమే ప్రధానమనక, స్నాన ధ్యానమూలు నిజమని, మానక జపియించుచుందురు, దానా ధర్మంబెరుగని, మానవులకు జపమెందుకు పూనికతో గురునెరుగని మానవులైతే నేమిక ॥గానలేరు॥

4. ఎన్నరాని జన్మములలో, యెన్నికైన జన్మమెత్తి, కన్నగురుని కరుణలేక, సున్నయీా నరజన్మమిలను, యెన్నెన్నో యోనులబడి, యిన్నాళ్లకు నరజన్మము, పన్నరక్షకదయలే, కెన్నడు గురిగానరు యిక ॥గానలేరు॥

5. విరివిగా కరకీపురీ నివాసులైన దాసులకును, మరువక్కాదా సోహో మిడిన వరకవీరాజియ్యదాసుడు, స్థిరత్వముగ నామనమున, నిరతము మరువక యుంటిని, గురు రామమూర్తినినేమని మరి వేడితి, స్మరియించితి ॥గానలేరు॥

భంగపడకుమా మనస

18. తత్వము

1. భంగపడకుమా మనసా, భంగపడకుమా, అంగలింగామూన దొంగాలుచే నీవు ॥భంగపడకుమా॥

2. తొమ్మిదితూటాల గూన, దీని నమ్మి చెడకుమబానా, కమ్మని రుచూలదానా, దానికేమిలేదు తెలసితేనా మనస॥భంగపడకుమా॥

3. తానూ పాముండేది పుట్ట, కానుకింత్తైన కొరగాని తొట్ట, సోస మోయిన లొడలొట్ట, కాసియున్నారు, యెములంతా బుట్టాతిట్టా ॥భంగపడకుమా॥

4. సుందర మైనట్టిసాన, బహు చందామామా చక్కదానా బొందిలో యున్నాదికూన, నీ కెందూకే యాశజగదానా వసను ॥భంగపడకుమా॥

5. కంటిపాపలోనుగుంట, దీనికంటబడినికతంట, అంటీయుంటే చాలు పంట, అది పండిన ఫలమాని కంటూనుంట ॥భంగపడకుమా॥

6. తన్నూత మరచినావు, నీవు నిన్నూ గనూగోనలేవు మనసు, మెరుగబోవు కనుగొనిన నీవు రావుపోవు ॥భంగపడకుమా॥

7. చుట్టూగోడ, మొముక, నిన్ను కట్టీన నారమూక, పట్టీనా పైతొక్క నట్టు నకుమ నక్కాదొక్క ॥భంగపడకుమా॥

8. కోడు కాళ్లనడక, నీకు యీాడు లేక చెడక, పాడుగుడి ఝడక, తెను లేమీా లేదు, చూపొకొడుక ॥భంగపడకుమా॥

9. కలలు లేనిదమ్మా, భూతలము యిదేనమ్మా, తెలువరానిదమ్మా కలవంటి జగము సుమ్మీా అమ్మా ॥భంగపడకుమా॥

10. మాయదారిబొమ్మ, దీనికాయమిదేనమ్మ, హాయి దొలసె నమ్మ, మరి కాయమెక్కడిదమ్మా కొమా ॥భంగపడకుమా॥

11. పైని పంచకట్టు, దనిపైజు మంచికోటు, ఆ పైని రుమాల్ జుట్టు, దయగలిగి నొసటా బొట్టుపట్టూ ॥భంగపడకుమా॥

12. నోళ్లకు తాంబూళం, తొకాళ్లకూ జోళ్లం, వేళ్ల వుంగరాళ్లం అది పాలూమాలి, స్త్రాలం కోళ్లం ॥భంగపడకుమా॥

13. ఆగ చెక్రిమూల్లపైని, మేరుశిఖరమందున, గురు జేరిన వారిని ధరిని అరచేతిలో మోతుమిచ్చు మెచ్చును ॥భంగపడకుమా॥

14. గురుని జేరకున్న, పరదారి జేరమన్న, తరవూనే మోతుమన్న, గురునడిగి తెలియరన్నా సున్నా ॥భంగపడకుమా॥

15. ధరను బొబ్బిలందు, యిలరామమూర్తిని గందు, ధరరాబియ యిందు పరదారి జూపినందూ యిందూ ॥భంగపడకుమా॥

మోసపోతివే మనస

19. తత్వము

1. మోసపోతివే మనస, మోసపోతివే మనస, యేసునీభజించక నీకు మోసమౌని తెలియక నీవు, ॥మోసపోతివే మనస॥

2. ఆశలన్ని కోసి, నీకోశములు రోసి నీసుదరి శరణం కోరకూ, ఆశలుంచవే మనస ॥మోసపోతివే మనస॥

3. మనసు కట్టడిలేక నీవు అనయము రామనక, ధనము, మదము మోహమున నీవు, దానమివ్వక గురునకు ॥మోసపోతివే మనస॥

4. కోసుడవు కాక, యేదోషములు గాపోక, కాసు విలువలేని మేనుకు, ఆశపడితే మనస ॥మోసపోతివే మనస॥

5. యిలను చింతలమాను, కలగన్న గజము బోను మూలము లేక మేను, తాకాలమెల్లిపోను మనస ॥మోసపోతివే మనస॥

6. మేనుకుటిల బోను, తను మనములానిదాను, మనసు కుదిరితేను, ధనమంత గురునికేను మనస ॥మోసపోతివే మనస॥

7. కుమ్మరి పురుగులు తినువని, యిమ్మహిలో జన్మమని, దమ్మిడీ యిలువకురాని, అమ్మవైతివే మనస ॥మోసపోతివే మనస॥

8. గురుని జేరకున్న పరదారి జేరమన్న, తరమౌనె మోక్షమన్న గురునడిగి తెలియరన్నా సున్నా ॥మోసపోతివే మనస॥

9. దరను బొబ్బిలనుము, యిలరామమూర్తినిగనుము వరము లిమ్మని గోనుము దరరాజయదాసుని గనుము వినుము॥మోసపోతివేమనస॥



యిన్ని దినములకు

20. తత్వము

1. యిన్ని దినములకు యున్నదాని సందిడియని మదిలో గన్నదయ, అన్నది, విన్నది, కన్నది, మూడోకటన్నది యికరానన్నదయ ॥యిన్ని దినములకు॥

2. ఓ,నా,మా, యని మూడక్షరములు మిగిలియున్న మరుగిడేనయా, అసయముసివాయు, సనాతనంబని, మనంబునన్ దగోలున్నదయు ॥యిన్ని దినములకు॥

3. కోటి సూర్యులకు, మేటికిరీటము, నాటికినేటికి యిడేనయ, వాట మెరిగి గురు పీఠము జేరిన దాటిన వారికి అడేనయ ॥యిన్ని దినములకు॥

4 మొట్టమొదటనూ శృష్టికి పూర్వము. స్పష్టముగానూయిడేనయ, యిష్టాయిష్టాము లేకను అంతట, నష్టము లేకుందిడేనయా ॥యిన్ని దినములకు॥

5. బొబ్బిలి పురమున, అబ్బినవారికి, దబ్బర లేకుంది డేనయ, నిబ్బరముగ రాజయదాసు సేవలు జేసినవారికి యిడేనయ ॥యిన్ని దినములకు॥

విన్నాగనా నేనున్నా

21. తత్వము

1. నిన్నాగన్నా, నేనూసున్నా యున్నదెవరుర, అన్నీ విన్నాగన్నా వన్నా మొన్నలేదుర, యెన్నో యోనుల బుట్టె, యీనాటికి లేపోతి, నీనాసందునగన్నా నిలువలేకపోతివన్న, అన్నీ విన్నపములుర, మాయన్నా విన్నపములుర ॥నిన్నాగన్నా॥

2. హృదయమందూ, సదయుడై నీవు నిమరలేమర, కొదమ తుమ్మెద
పెదవులదర, మదగజంబురి, నాదామోదము నీవని, భేదము
లేకున్నంత సాదూ సజ్జన బోదాలందు నీవు లేకపోతి, వన్నా
విన్నపములుర, మీయన్నా ॥నిన్నూగన్నా॥


3. మాయమన్నా, కాయమన్నా పోయజగమురా, హోయి దెలియ లేక
జగము స్థాయి లేమర, పోయీజగంబురన్న, మాయాకాయము
సున్న, న్యాయము తానసుకున్న కాయము లేకా పోతీవన్నా,
విన్నపములురా మీయన్నా ॥నిన్నూగన్నా॥

4. నిప్పునిప్పురూ, వోప్పీనీప్పు, తప్పీ యున్నదిర ముప్పుతిప్పలు దీరితే,
తన నిప్పూ లేమర, గొప్ప గురువుని బట్టి, మెప్పీ సేవలు జేసి,
అప్పుసప్పులు దరి, చెప్పక లేకపోతి వన్నా విన్నపములురా మీ
యన్నా విన్నపములురా ॥నిన్నూగన్నా॥

5. జ్ఞానమన్నా, దానమన్నా, మేనుసున్నరా, మేను నేనా, నేను మేనా
నేనూగానుర, జ్ఞానాజ్ఞానము సున్నా, మేనే గురునికి రన్నా
ద్యానాము లేకున్నా నీదానము లేకాం పోతివన్నా విన్నపములురా
మీయన్నా విన్నపములుర ॥నిన్నూగన్నా॥

6. దరణియందూ, గురునిబోదా, దొరుక దెన్నడుర దొరికినా గురు
సేవలందూ, మరచియుందురుర చిరుతలు మాటలువలెనూ, నిరతము
గురు సేవెరిగి, సరసనయున్నదాని, నిరసన సేయా పోతివన్నా
విన్నపములురా మీయన్నా విన్నపములుర ॥నిన్నూగన్నా॥

7. మింటీసంటీ, యొంటిగానూ, అంటుకున్నదిరా, దంట బాయక యెంట
నేనీ యంట నీయింట నున్నదిరా, కంటి మింటి రామమూర్తి
పాదంబాని, దంటా బాయకయున్న రాజయ్యదాసూడురన్నా
విన్నపములు మీయన్న విన్నపములురా ॥నిన్నూగన్నా॥



సంశయంబు దీరెనురా

22. తత్వము

1. సంశయము దీరెనురా, హింసలన్ని తొలగునుర, హంసస్వరూపు యిలా, యీసునీకు పేయిదల్లా ॥సంశయము॥

2. పుట్టు గెన్నడు లేదుర, వట్టిది యీ జగమనరా, ఘట్టి సద్గురుని జేరి వట్టిదని వదలుముర ॥సంశయము॥

3. కాయమేమి లేనిదిరా, ప్రియమిదని నమ్ముముర హాయి జేసి తెలసి తేదిని ప్రియ మొదలి పోవునుర ॥సంశయము॥

4. పైసల మీాద యున్నదిర పైసలేక చూడుముర ఆశలన్ని వదలితే ధనమద మొదలి పోవునుర ॥సంశయము॥

5. రూపు రేఖ లేనిదిర, దాపు జేరి యున్నదిర, చూపులోనె తన్ను జూసి, రూపు రేపు లేదనర ॥సంశయము॥

6. వన్నె మీారి యున్నదిర, తన్ను తాను గన్నదిర, అన్నమాట నున్నయాని, మొన్న లేక పోయెనుర ॥సంశయము॥

7. కన్న గురుని జేరుముర, యున్న సంగతెరుగుముర, సన్న సన్నగాను, మెరుక సమసిపోయెను చూడుముర ॥సంశయము॥

8. అంగముర లింగము, దని సంగతేదో తెలియుముర, బంగపెట్టె మెముడు, దాన్ని దొంగలించక పోయెనుర ॥సంశయము॥

9. తారకము జూడుముర, ఘోరనరకములు లేవుర, యేరకము గానిదిర, నీరకమూ జూడుముర ॥సంశయము॥

10. సాంఖ్యమంత చూడుముర, అంకెలని తెలియుముర, పంకిలిన ము విడిచి నీవు శెంఖ లేక చూడుముర ॥సంశయము॥

11. అయనస్కా భావముర, నమ్మినంచుని యున్నదిర కమ్మియున్న బ్రహ్మమాసి నమ్మితే దిని ఫలమూర ॥సంశయము॥

12. ద్వాదశాక్షరిగనర, పాదుయిదని నమ్మముర, యేదిశలు లేనిదిర, రాయవాపు స్థిరమిదిర ॥సంశయము॥

13. షోడసాక్షరిగనర, చూడిగనిూ లేదనర, గాడనిద్రిగడచి నేనుక, యేడజూచిన యున్నదిరా ॥సంశయము॥

14. పంచదసిని జూడుముర, యెంచిఖర్మ దృంచుముర, కొంచ గొప్ప లేని యెరుక సంచితమిదనియుముర ॥సంశయము॥

15. బొబ్బిలి పురమనర, అచ్చినందున యున్నదిరా, దెబ్బలేని శిష్యకోటి కబ్బదు రాజియదాసుని ॥సంశయము॥

యెందుకుర జన్మ మెందుకుర

23 తత్త్వము

1. యెందుకుర జన్మమెందుకుర, నీసందూ తెలియ లేక సందేహ మిడువలేని దెందుకుర ॥జన్మమెందుకుర॥

2. పొందూ గురుపూనిగనుమా ముందు, శరణాని లేడుచుందు, గురు పాదం నీసిరసునందు, నీవంద లేని దెందుకుర, జన్మమెందుకుర, నీసందు దెలియ లేక సందేహ మిడువ లేని దెందుకుర ॥జన్మ మెందుకుర॥

3. అందు, గురుపూజలందు ముందు, గురు పాదాజాలమందు, సందేహ మిడును, పొందు నీవు పొంద లేని దెందుకుర ॥జన్మ మెందుకుర॥

4. జేరు గురుపుత్రుని గురిలో జేరు, మోక్షంబు యిమ్మనిగోరు, పరదారి జూపుతీరు, నీవు కోర లేని దెందుకుర ॥జన్మమెందుకుర॥

5. కల్లా, యీ సంసారంబూ లెల్లా, లేదా నీమదిలో గల్ల,మనసందూ యున్న పిల్లా, నీవు పొందలేవ దెందుకుర ॥జన్మ మెందుకుర॥

6. కాలం మూలాము లేని, జీలం యీలీల లెల్ల కోలం బయలంతా యల్ల కాలం నీవుగాని లేని దెందుకుర ॥జన్మ మెందుకుర॥

7. సారం బ్రహ్మంబే సత్తాదారం, తెలసీన మోక్షాకారం కలలేనా కలియుగ మందు, నీవు కలియలేని దెందుకుర ॥జన్మ మెందుకుర॥

8. రారా! గురుసేవ జేసి పోరా, పదరా దీనికి దేరా సమ్మినవాడు కార నమ్మలేని దెందుకుర ॥జన్మ మెందుకుర॥

9. దరా బొబ్బిలి పురమందార, అబ్బిన గురురామైర, దబ్బార లేని రాజియ్యర, నీకూ మూలము లేని దెందుకుర జన్మ మెందుకుర, నీసందూ దెలియలేక సందేహమిడవలేని దెందుకుర॥జన్మ మెందుకుర॥

కోమలీ ముద్దు లివ్వవే

24. తత్వము

1. కోమలీ ముద్దు లివ్వవే, నామసను కోరినది, నీవు విబ్బవే, కాయ కట్టడి జేసి, నీదూ నిల్కడి జేసి, తామస మొడబాసి నామసనూనీ కాసి ॥కోమలి॥

2. అందమూ గలదానివే, అంతటను సుందరమునీదై యున్నదే, ముఖిధార యందున నీసుందరము సందేహమేమి లేక నీయందే నేనుంటినని ॥కోమలి॥

3. శృష్టేని సుందరమటే, యిలయందు గుట్టేనీబట్టబైటటే, ఘుట్టి సాద్గురునిగని, వట్టిదని వదలితిని, శృష్టే యికనష్టమనీ, స్పష్టముగ నమ్మితిని ॥కోమలి॥

4. జాతి భేదము లేదటే నీకెంత, నీతీనిల్కడ లేదటే, ఖ్యాతిగా భూతలము, దాతార్థైనా వినుము, దూతా నీసుందరము, కాంతే ప్రకాశనుము ।కోమలి॥

5. సత్యామైనా తల్లివే, నిక్కముగ నిత్యామునీ నీవుంటివే, అత్త, మామా నీవని, మొత్తమత్తమనీ,నమ్మితిని, పెత్తనము లేకాతను యుత్తనమై యుంటివసి ॥కోమలి॥

6. నిన్నాగన్నవారటే, ధరయందు, మొన్న లేకా పోయేర, కన్న గురునీ బట్టి, అన్నది సున్నజట్టి, యెన్నడు యిక రానట్టి జన్మే లేదని పట్టి ॥కోమలి॥

7. ఆగామి సంచితమటే, నాయందు ప్రోగూలై యున్నాయెడే, యోగాము జేసినది, బోగామని నమ్మినది, నీగాలి తగిలినది, యీగాలై యెగిరినది ॥కోమలి॥

8. నిన్ను నమ్మిన వారికే, యిలయందు, జన్మపావనమందురే, యెన్ని జన్మములెత్తి, యీనాటి కిదివత్తిదాన బ్రాంతి కోర్కె తీరెననీ, పోతీ ॥కోమలి॥

9. నీవే గురువై యుంటివే, యీదరను రాలేనను సేరదీయవే, రావా నన్నా గానారావా, లేదూ తోవ యీకా పరముకు తోవ రాజీయదాసుని బ్రోవ ॥కోమలి॥

అమ్మా మనవి గనుమ

25. తత్వము

1. అమ్మా మనవి గనుమ, సమ్మతించి చెప్పినామాట వినుమ, అమ్మా మనవి గనుమ, యిమ్మహీలో పాదపూజ, నమ్మికతో జేయురోజు. అమ్మా మనవి గనుమ ॥సమ్మతించి॥

2. అతల యితల మందు, పాతాళము నీవనుకొందు, యెతలు లేక, నవంతటందు, సతతము సజ్జనూలందు నీవుందు ॥అమ్మా మనవి గనుమ॥

3. భూతభువర్ లోకం, నీతావు మహర్ లోకం, సతతమున్ సత్యలోకం, చెతుర్ధనభువనములోకం పకం ॥అమ్మా మనవి గనుమ॥

4. నిన్నూ గనిన వారు, యెన్నాళ్లకు యికరారు, కన్న గురుని జేతు, నన్నబిలము నీవదిగోరూ తీరూ ॥అమ్మా మనవి గనుమ॥

5. సతియు పతియునీవు, మదినిలిచినా నీవు లేవు పాతకలకగావు నూతిలోనున్న కప్ప చందాము నీవు ॥అమ్మా మనవి గనుమ॥

6. కృతయుగమని తొలుత, త్రేతాయుగమని మలుత, మాత ద్వాపరమని, నీతిరూ కలియుగ మంతి దంతా ॥అమ్మా మనవి గనుమ॥

7. యెనుబదినాల్గుయోను, అనుమానించక నీవేను, అనయము నిను నేను గనుగొనిన రానుపోను లేను ॥అమ్మా మనవి గనమ

8. భూత భవిష్ వర్త, మానా నీవేనకర్త, నాతరమకే, నీవర్త, నీతి లేక నీవైనావు హర్తాకర్తా ॥అమ్మా మనవి గనమ॥

9. శుష్టే నీసుందరము, నీయెట్టే లేదు స్థిరము, అష్ట గురు సి గనమ, స్పష్టముగ నమ్మ్మ రాజియదాసుని ॥అమ్మా మనవి గనుమ

దాని గుట్టే గురు గుట్టూ

26. తత్వము

1. దాని గుట్టే గురు గుట్టూ అది బట్ట బయటరా, నిష్టలేని దెష్టలకు పట్టు బడదురా దాని గుట్టె గురుగుట్టూ అది బట్ట బైటరా ॥దాని గుట్టె గురుగుట్టూ॥

2. శృష్టి లేక ముందు బ్రహ్మమెక్కడుందయ్యా, యిష్టపడిన వారికిపుడు శృష్టి తానురా, దాని గుట్టే గురుగుట్టూ, అది బట్ట బైటరా, ॥దాని గుట్టే గురుగుట్టూ॥

3. పేరులేని పేరు తాను పెట్టుకుందయ్య, వూరు వదలి వెళ్ళేటపుడు, పేరుపోదిరా, దాని గుట్టే గురుగుట్టూ, అది బట్ట బైటరా, ॥దాని గుట్టే గురుగుట్టూ॥

4. సతులు సుతులు పతులుయని, మతులు లేవయ్యా, మతిని తాను తెలుసుకొంటె, గతులు లేవురా, దాని గుట్టే గురుగుట్టూ, అది బట్ట బైటరా, ॥దాని గుట్టే గురుగుట్టూ॥

5. బ్రహ్మమందు మాయశక్తి యెక్కడుందయ్యా, అహంబ్రహ్మాస్మి యాని పలుకుతుందిరా, దాని గుట్టే గురుగుట్టూ, అది బట్ట బైటరా ॥దాని గుట్టే గురుగుట్టూ॥

6. వేదము శాతీతమైన బోధయేదయ్యా, నాదినీది రెండూ మెట్లు మీాది నుందిర, దాని గుట్టే గురుగుట్టూ, అది బట్ట బైటరా, ॥దాని గుట్టే గురుగుట్టూ॥

7. వాదా బేదాములేని సాధనేదయ్యా, నాదు బిందుకళలుపోతే, పాదు అదేరా, దాని గుట్టే గురుగుట్టూ, అది బట్ట బైటరా, ॥దాని గుట్టే గురుగుట్టూ॥

8. చత్తూచిత్తూ లేని ప్రేమా యెక్కడుందయ్యా, నిత్యము తా అంతటాను సత్యమదేరా, దాని గుట్టే గురుగుట్టూ, అది బట్ట బైటరా, ॥దాని గుట్టే గురుగుట్టూ॥

9. ధరను వరబొబ్బిలందు, గురుడు రాజియ మేదము, మరుగు నీవు తెలుసుకుంటె, గురుడు రాజియ, దాని గుట్టే గురుగుట్టూ, అది బట్ట బైటరా ॥దాని గుట్టే గురుగుట్టూ॥



పూర్ణభావ మెరిగినట్టి

27. తత్వము

1. పూర్ణభావ మెరిగినట్టి, పూర్ణు లెవ్వరు, పరమార్థము దెలియలేక పరము లెవ్వరూ, పూర్ణభావము తెలియక పుణ్యాత్ముండెట్లవునిక, పరమాత్ముడని దెలియక పరసుఖమును పొందునిక ॥పూర్ణభావ॥

2. అచల మున్నదనుచు యిలను, అందరెరుగరు, నిశ్చలంబుగాను మనసు నిలిపి చూడరు, అచలము యున్నది అంతట, అదిగో చూడండత్సట, సచరాచరులకునైను. చెప్పతరముగాని బయలట ॥పూర్ణభావ॥

3. సాంఖ్యమంత తరచి చూచిన, సారమేదిర, సాంఖ్యతారకము నీవని, తరచిచూడర, అమనస్కా భావంబంని, అంతట యీ బ్రహ్మాంబని, వింతలేని పూర్ణంబని, సంతోషించినాచాలని ॥పూర్ణభావ॥

4. కలకాలమున్న బయలని కానలేరుర, వాలులాడుచున్న యెరుక పోయెదెరుగువ, కలాకాలము సున్నని, కల్లజగంబులు లేవని, యున్న దేదో నేరమని, యెల్లకాల మిదియేమని ॥పూర్ణభావ॥

5. శిష్యమండలముల కెల్ల, సూటుయిదేర, వేషబాష లేమిలేక, వక్కటుందిర ఆశాపాశలువదిలి, దేశికులాపాదధూళి, దాసపోషనీవేయిల దన్యులుగా జేయుమిల ॥పూర్ణభావ॥

6. పరము యిదని నమ్మినందున, జన్మలేదుర, తిరిగి జన్మలేని మరుగు గుట్టు దెలియు, గురువరు మర్మంబదిర, గురు శిష్యులు లేరనరా, అరమర లేకున్నదిర, స్థిరమే యిది యని నమ్మర ॥పూర్ణభావ॥

7. అరమర లేటికి నిజగురు, బోద తెలియర, పరగ ద్వాదశీయు విశ్వ భావమేగదర, ధరయందున బొబ్బిలి వరపురమందున వెలసియున్న రామమూర్తి గురునెరిగిన, రాజియదాసుని గనరో ॥పూర్ణభావ॥

కంటినయా

28. తత్త్వము

1. కంటినయా గురువర్యా, యిక వింటినయా దేవర్యా, కంటికి మింటికి నంటేయున్నది, అంటె అంటకను అంతటను ఇది ॥కంటినయా॥

2. పట్టితినీ గురుపాదం, యిక వట్టిదయా సంసారం, పట్టితిని గురుపాదం సిరతిము, ఎట్టికల్ల సంసారము, వదలితి ॥కంటినయా॥

3. గురుకీలకమని గుట్టూ, యిక తిరిగితే గురువనివట్టు, గురుకీలకమని గుట్టు తెలుసుకొని, అరమర లేకను, గురునకు అర్పణ ॥కంటినయా॥

4. ముక్తికి మూళము యిదిర, యిక యుక్తిని నే నెరిగితిర, ముక్తికి మూళము యిదియని తెలిసిన, యుక్తిలేకను చిక్కబోదని ॥కంటినయా॥

5. బొబ్బిలి పురమున కూటం, యిది అబ్బినవారికి వాటం, బొబ్బిలి పురమున రామమూర్తి గురు రాజయదాసుకు దెల్పిన వాక్యము దేయని ॥కంటినయా॥

అదిగో చూడరా

29. తత్త్వము

1. అదుగో చూడరా, యిదియే లేదుర, అదుగో యిదియే లేదుర, అదీ, యిదీ యేకమైతే, యేమి లేక యున్నదిర ॥అదుగో॥

2. చూడబడిన చూపుర, లేదు యున్నదిర, చూడబడిన చూపు యెవరో సూటుయెరిగి తెలియర అదుగో చూడర యిదియే లేదుర

3. తొమ్మిది దిడ్డీలురా, తోలుకొంప యెరుగరా, తొమ్మిదిలో పదోవాడ్ని పట్టుకుంటె యున్నదిర ॥అదుగో॥

4. పదోవాడ్నిబట్టర పంతగించి చూడర, రెంటికి మధ్యానువున్న రాజు యెవరో చూడరా ॥అదుగో॥

5. రాజునీబట్టరా, గాహాశ్యాముగా నేరా, రహాశ్యాము తెలుసుకుంటె రాజు లేక యున్నదిర ॥అదుగో॥

6. గురువులు లేరుర, శిష్యులు లేరుర, గురువు శిష్యులు రెండు గురుతు లేక యున్నదిర ॥అదిగో॥

7. బోదలు లేవుర, బాధలు లేవుర, బోధాబాదలేను లేక, బాగుగ యున్నదిర ॥అదుగో॥

8. జననము లేదుర, మరణము లేదుర, పూర్ణబోధ తెలుసుకుంటె ప్రియ ప్రేమ రాదుర ॥అదుగో॥

9. చూసింది చూపుర, చెప్పింది బోదరా, చూపు బోద రెంటిలో రాజయ్యదాసు మరుగుర ॥అదుగో॥

పుట్టబోదురా

30. తత్వము

1. పుట్టబోదుర, జగమూ వట్టిదనుకోరా, జగము వట్టిదనుకోర, పుట్టి గిట్టనిజేరి తన గుట్టు దెలియర, యేటికి కాటికి పాలసి, మాటిక మాటికి యిదియని, సూటిదగని పాటలుయని, దాటించిన గురు వేయని ॥పుట్టబోదుర॥

2. గిట్టబోదుర జగము, గుట్టు దెలియర, దానినిక గుట్టు దెలియర, పుట్టినా ప్రపంచ మంతా, వట్టిదనుకోర పుట్టిన వంచనముయు యిదియని, వట్టిది సంచితము లేదని, ఘుట్టిది రా వట్టిదనక, ముట్ట లేము పట్టబోము ॥పుట్టబోదుర॥

3. శృష్టి లేదురా, యీగుట్టుమట్టు తెలియరా, యీగుట్టుమట్టు తెలియరా, గుట్టు తెలియలేక జనులు, మట్టిపాలురా, శృష్టికి మూలంబిదిరా, గుట్టు కారణమదిరా, యిట్టివస్తు విన్నవారు గిట్టబోరు పుట్టబోరు ॥పుట్టబోదురా॥

4. యెష్టి లేదురా, దానికి నష్టమేదిరా, దానికి నష్టమేదిరా, అష్టప్రణవ మంత్రితను, స్పష్టపడునురా, అష్టాక్షరి ప్రణవమురా, స్పష్టం బెరిగి తెలేవురా, యిష్టా యిష్టాము లేకను, అష్టాక్షరి అంతదిరా ॥పుట్టబోదురా॥

5. దాపునుందిరా దానికి రూపు లేదురా, దానికి రూపు లేదురా, చూపు లేక తన్నుతాను, చూపుగన్నదిరా, కోపము తాపము లేకను, చూపులు యేపులు లేకను, యెప్పుడిదో దిరుగబోము, తప్పక దాసిని జూసుము ॥పుట్టబోదురా॥

6. స్తూలమిదేరా, దానికి మూలమిదేరా, దానికి మూలమిదేరా, స్తూల సూక్ష్మ కారణముకు, కారణమదిరా, తొమ్మిది తూటుల బోన, సమ్మకనే వోరసాన, కుమ్మరి పురుగులవలే యిమ్మహిలో కాపురమని ॥పుట్టబోదురా॥

7. యిలను మూడురా, దానికి ఫలముల్లైదురా, దానికి ఫలముల్లైదురా, కులము లేదురా, దానికి పలువిధంబులురా, తొలకరి మెరుపుల త్పందము కలవంటిదిది అందము, గులుకుచములు తన విభవము, తలవాకిలి చూపందము ॥పుట్టబోదురా॥

8. భర్త లేదురా, దానికి కర్త లేదురా, దానికీ కర్త లేదురా, దానికి హర్త లేదురా, దానికీ కర్త లేదురా, హర్తాభర్తలు లేరు, కర్తాభోక్తలు లేరు, ముక్తికి మూలంబిదిరా, ముక్తిని నీవెరుగుమురా ॥పుట్టబోదురా॥

9. బొబ్బిలందురా, దానికి నిర్భయంబురా, దానికీ నిర్భయంబురా, గర్భమై యిల దుర్బలంబై, దబ్బ లేదిరా, అబ్బా బొబ్బిలి పురమున గొబ్బున రామమూర్తి దబ్బర లేకను గురు బోధిచ్చిన రాజయదాసుడు ॥పుట్టబోదురా॥

గుంట గుడిపై

31. తత్వాపం

1. గుంట గుడిపై యున్నాది దాని కూటం, అంటి అంటక నిండీస దాని వాటం, గుంట గుడిపై యున్నది దాని కూటం, పడితే పండేను, చెడితే కుండేను, వాడితే మట్టేను ఖూడిదపాలవును ॥గుంట గుడిపై॥

2. మట్టిదేహం తనువూకి తగూలాటం, ముట్టుకుండా నీటిబుగ్గ వాటం, ఘుట్టిగా యీగుట్టు వట్టిదని చేపట్టి, నట్టేటిలో ఫుట్టికయినట్టి యీ కట్టే ॥గుంట గుడిపై॥

3. శృష్టి నష్టం తెలసినవారి కిష్టం, యీష్టపడినవారికి దాని స్పష్టం, అష్టాగతి నాట్టి, కష్టించి, యిదివట్టి నష్టం, యీ కష్టములే, శ్రేష్టే లేదని కొట్టై ॥గుంట గుడిపై॥

4. మాటలేకను యున్నదాని బాట, నాటినుండి యున్న దానిమీాట, వాటము కవాటము తీృకూటస్తానము బాట్టి, మూటీ కెగువను యున్న నాతిని తాచేబట్టి ॥గుంట గుడిపై॥

5. యిష్టాపడినవారికి చాల నష్టం, నష్టఫ్రష్టలు రెండూ తనకాయిష్టం, మొట్టమొదటే తన గుట్టూ దెలసుకుంటె, యిష్టంతా నష్టమాని, కష్టం లేకను పట్టె ॥గుంట గుడిపై॥

6. ఘుట్టీ గురుని పాదము చేతబాట్టి, నేట్టనెట్టి తన నెత్తిమీాద బేట్టి, గుట్టు దెల్పుమాని, పట్టితిని పాదమున, నట్టేటిలో ఫుట్టి ముంచి నాట్టి నాట్టి యీ కట్టె ॥గుంట గుడిపై॥

7. యీాష్టూడై గురుని కరుణ గోరినట్టి, నాష్టాపుష్టులు గురుపాదమందు బెట్టి, కష్టించి బొబ్బిలి జేరి కష్టపడి, గురుని గని, నష్టాపుష్టులు గురుని కర్పణ రాజియదాను ॥గుంట గుడిపై॥

తయారైనదీ

32. తత్త్వము

1. తయారైనదీ చిన్నదిరా, బగ్ తమాషగున్న పదపదర, తయారుటీర్ మెల్, బటాగురం, బల్ బటారు బయలై యున్నదిర, ॥తయారై నదీ చిన్నదిరా॥.

2. యీమాజోడూ లేకున్నదిర, అది జోడుకు యీడై తగినదిర, తగిన వారికిది, సూపరిరా, అది సూపరి మనకే తగినదిర, ॥తయారై నదీ చిన్నదిర॥.

3. రాకలు పోకట లేనదిరా అది రవ్వంతైనను, యెరుగదుర, రాకట పోకట లుండిన వారిని, రమ్మంటున్నది పదపదర ॥తయారై నదీ చిన్నదిర॥

4. తల్లిదండ్రులు లేనిదిర, తలవాకిలిపై తానున్నదిర, నేనొంటిగా కున్నదిరా,ఆయిదుగురు బిడ్డలూ అన్నదిర, ॥తయారై నదీచిన్నదిర॥.

5. మేడలు మిద్దెలు లేనిదిర, అది మోహాము చేతను, యున్నదిర చూపుకు యవ్వన కాంతిదిర మన మోహాంబంతయు దీర్చునుర, ॥తయారై నదీ చిన్నదిర॥

6. అన్నపానములు లేనిదిర, అది ఆది విరాట్టై యున్నదిర, తనకే దిక్కెను లేనిదిర, మన మక్కడ కెళ్లీపోదుముర, ॥తయారై నదీ చిన్నదిర॥

7. సత్యము దప్పక నిలిచెనుర, అది సర్వము తానై యున్నదిర, భక్తుల హృదయము గన్నదిర రారమ్మని బిలుచూ, చున్నదిరా తయారైన చిన్నదిర॥.

8. మేను త్వక్కునా మెరుపుతీగెర, మేడ లోపలా యున్నదిర, తొమ్మిది కిటికీలుగా, తోల్ బొమ్మలా నాట్యము జేసునుర ॥తయారై నదీ చిన్నదిర॥

9. మేపుసిఖరిమందున్న దిగా, అది ముక్తికి తోవాని చాలియునుర, నాభ స్థ్మము నాలో గలపునుర తాజియ్యదాసు నిట రమ్మనుర, తయారై నదీ చిన్నదిం॥.

ముక్తి కాంత

33. తత్త్వము

1. చిన్నదానా నామీద దయాలుంచుమమ్మా, చిన్నదానా నామీద, పెద్దదానా నామీద నీప్రేమలుంచుమమ్మా, పెద్దదానా నామీద నీ ప్రేమలుంచుమ, చిన్నాపెద్దా యేకాంబైతే యేమీలేదట, యేమీలేదని తెలుసుకున్నది మూఢము నీవాటే, చిన్నదానా నామీద ॥దయలుంచుమమ్మా॥

2. చిన్నదానా నామాట నీపేరు యేమిటే, పెద్దదానా నామాట పెనుభూతముగాదటే, చిన్నాపెద్దా, యేకాంబైనా బాట కనిపెట్టి నిన్ను నన్ను గన్నవాడు నీలో నున్నాడే, చిన్నదానా నామాట, ॥నీ పేరు యేమిటే॥

3. చిన్నదానా నీవూరు నీపల్లె యెక్కడే, పెద్దదానా నావూరు బయలందు గాదటె గర్భగుంటలోను నీకు వూరికి రాదటే గుంట దాటితే బయలు యందున, పంటగాదటే, చిన్నదానా నామీద ॥ప్రేమాలుంచుమమ్మా॥

4. చిన్నదానా నీతల్లిదండ్రి యెవ్వరే, పెద్దదానా నా తల్లి నా తండ్రి యెరుకటే, తల్లిదండ్రి లిరువురు సంసుపిల్లోనీవటే, తల్లీపిల్లా, పిల్లేతల్లి, వున్నది బయలటే, ॥చిన్నదానా నామీద॥

5. చిన్నదానా నీయత్తా నీమావ లెవ్వరే, పెద్దదానా నాయత్తా నా భర్తలుగారటే, భక్తి యెరిగిన వారికి నీవు భార్యవుగాదటే, భక్తిమీరినవాడు నాకు భర్తగాడటే, పెద్దదానా నామీదా ॥ప్రేమాలుంచుమమ్మా॥

6. చిన్నదానా నీభర్తకు నీకు కలియు టెప్పుడే, పెద్దదానా నాభర్త నన్ను వదలి యుండడే నీభర్త నిన్ను వదలనప్పుడు బోధయెవరికే, బోధలేని సాధువులకు బోధగాదటే, పెద్దదానా నా మీద ॥ప్రేమాలుంచుమమ్మా॥

7. చిన్నదానా నీగర్భమందుబిడ్డలెందరేపంచభూతములైదునాకు,బిడ్డలు గాదా, ఐదు ఐదు యిరువైయైదు, తత్వముందటే, తత్వమెరిగిన ఆడదానా, ఆటగాడతె, పెద్దదానా నామీద ॥ప్రేమలుంచుమా॥

8. చిన్నదానా నీమూలమెదో, నిజము దెల్పుము ... పెద్దదానా నామూలము నాకు తెలియకున్నదా, నీవు వొచ్చే కారణంబు నిజము దెల్పుము, రామమూర్తి గురుపాదములానునమ్మి నమ్మివస్తినే, పెద్దదానా నామీద ॥ప్రేమలుంచుమా॥

9. చిన్నదానా బొబ్బిలి పురము జూచినావాతె, పెద్దదానా తయార్ మేల్ బాగాయున్నదే తిన్నతానుగన్న రాజయదాసుని జూడవే, నిన్ను నమ్మి గన్నవాడని, ముద్దులాడితినే, పెద్దదానా నామీద ॥ప్రేమలుంచుమా॥

ముక్తి కాంత

34. తత్వము

1. చిన్నదిర నిను గన్నదిరా నిను రమ్మని నాతో చెప్పిపంపినదిరా కన్ను గిలిపులను మదిలో, నెప్పుడు, నిన్ను దలంచుచున్నదిర, ॥చిన్నదిర॥

2. సర్వపరి గా పరిపూర్ణముగ, అది రూపురేకలేక యున్నదిర, యేపు లేకనూ, వెలుగుచున్నది. ॥చిన్నదిర॥

3. రూపురేక, లేదాపదిర, చిన్నదిరా నిను గన్నదిర పుట్టదుర అది గిట్టదుర, అది చూపులు ఆవాలే వున్నదిర, పుట్టి గిట్టేటాడున్నదిగి తెలిసితే, అవలవున్న బయలదిర ॥చిన్నదిర॥

4. కలసినార అది కలసిలమురి, అది కంటిలో వాపై యున్నదిర, కంటికి కంటికి, రెండింటి సందులో కనబడుచున్నది కలియుముర ॥చిన్నదిర॥

5. కలసి కలియకా కలకాలములు, కలియకనున్నది, కలియుముర, నిలచి నీమనసుమెనసి వక్కటిగ జేసిన రాజయదాసుడుర, ॥చిన్నదిర నిను గన్నదిర॥

ఆహోవయ్యారి

35. తత్వము

1. ఆహోవయ్యారి చిన్నది, యీ చిన్నదాయి చిత్రమైన మేడలున్నది.
ఆహోవయ్యారి చిన్న చిత్రమైన మేడలున్నది, తొలుకొంలోను
యున్న, తొంగి తొంగి జూచుచున్న ॥ఆహోవయ్యారి॥

2. చీకటెప్పుడు లేని కొంపది, ఈ చిన్నదాయి సరసమెరిగి జాడగన్నది,
చీకటెప్పుడు లేని కొంపది, సరసమెరిగి జాడగన్నది, జాడగన్న
సూపరెంటికి జాబురాసి పంపుచున్నది. ॥ఆహోవయ్యారి॥

3. మేరుశిఖరమందు యున్నది, యీ చిన్నదాయి, మేడ ప్రక్కన
గూరుచున్నది, యెరుపు, తెలుపు, నలుపు, దుప్పటి, నాణ్యముగను
గప్పుకున్నది, ॥ఆహోవయ్యారి॥

4. దశవిదంబు నాదయందున, యీ చిన్నదాయి, దాపుజేరి పవ్వళించిన
దశవిదంబల నాదమందు, దాపుజేరి పవ్వళించి, వీనులకింపగునట్టి
ముద్దులు పెద్దలు విన్నది ॥ఆహోవయ్యారి॥

5. భక్తులు హృదముగన్నది, యీ చిన్నదాయీ, రామమూర్తిని
వేడుమన్నది, బొబ్బిలి పురమందంతట విరివిగ వెలసిందంతట,
కదళీపత్రిపు రాజయ్యను, గనుగొన్నది, మరి విన్నది ॥ఆహో
వయ్యారి చిన్నది॥.

యేవూరు చిన్నదా

36. తత్వము

1. యేవూరు చిన్నదా నెందుకొ_స్తివే నివ్వు యేవూరు యేపల్లి వెళ్లి పోతావే, గుంటలూరు మెట్టమీద, తిండిగత్తినే నేను, వంటిగత్తి నుండ లేక మింట జేరెనే, నాతోటి రారెవారు సరిసాటి మీసముయె గాదువ్వేటి. రోషాను నాతో సాటి యీపాటీ, యీకోటి, జన్మేటి భావించు కోటి. ॥యేవూరు చినదా నెందుకొ_స్తివే॥

2. యేవూరు చిన్నదా నెక్కడుంటివే నీవు, మాయలాడి బొమ్మలోను, మాటలంటివె, మాయలేదు, మబ్బులేదు మర్మమంటినే నేను, మర్మమెరుగ కున్నవాన్ని మబ్బుజేస్తివే నేనువిన్న, నను నమ్మనందు నన్న, యీ తోవ చేరకదన్న, యిది నిశ్చయించుకున్నా, అన్నా నీకు నాయందు దయలున్నా, యిక తిరుగు లేదురన్నా ॥యేవూరు॥

3. యేవూరు అత్తవారు లెక్కడుంటిరే, నీకు పంచభూత సాక్షిగాను పెళ్లి జేస్తిరే, అత్తగారు మావగారు, అష్టదళమంటే నీక యిష్టమైన మొగుడునోరికె, భక్తుడేనటె, భర్తానీపాలుబడితిని, హర్తా, నాయుక్తికి నీవే కర్త, వైకుంటంబొక్కటి కోర్తా హర్తావే, భర్తావే కర్తావే, భోక్తావే ॥యేవూరు॥

4. యేవూరు చిన్నదా నెందరు బిడ్డలే, నీకు, బిడ్డలైదుగురున్నారంటె వద్దానెవ్వరే, ఐదు, ఐదు నిరువైఐదు బిడ్డాలందరూ నాకు, బిడ్డలు లేక వంటిగత్తి నాళ్లీపోతానే, త్వాలూ, త్వాలించు మాటలు మాను, నే చెప్పిన మాటలు వూను, నీకింక కష్టమనే, మాట విన్నా, మరుగదన్నా నూటదన్నా-చూపదన్నా- ॥యేవూరు॥

5. వూరులేక పల్లిలేక చిన్నవాడ, నాకు మాయలేక మబ్బులేక చిన్నవాడ, నీవు వోచ్చే కారణం చూచినదానా, చక్కగాను, గుట్టుదెల్పు చిన్నాన, మానా నాపేరు జెప్పతానా, రామమూర్తి అన్న, రాజియ్యదాసుకు నేనా, ముక్తికే మూలమూని ముదిత అనే చిన్నదాన్ని ॥యేవూరు చిన్నదా నెందుకొ_స్తివే॥

ఏకాపూర్ణమా

37. తత్త్వము

1. ఏకాపూర్ణమా – సాకారములో, నిరాకార, ఏకాపూర్ణమా,
యిక దెలసేనే నీ మహిమ, సకాలము నీకే ప్రేమ, అగణిత
సర్వాభౌమ, నీకేనా మనవి వినుమ ॥ఏకాపూర్ణమా॥

2. లోకాపావనం – శ్రీకార సాకారమంత, లోకాపావనం, రాకట
పోకట సున్నా, యేకము వక్కటిరన్న, నిక్కము పూర్ణమిదన్న,
వక్కటి నిజమోయన్న ॥ఏకాపూర్ణమా॥

3. సందూలేదన్న, అందూ యిందూ అంతాట నుంది, సందూలేదన్న
యిందుకు సందేహము లేదు, పొందిన వారికి వదలే నందా
నందము వదలే, అందరు మెపగరు సరిలే, ॥ఏకాపూర్ణమా॥

4. నిర్వికారమా, యుర్విలోను, సర్వాత్మతాను, నిర్వికారమా
సర్వము తానై యున్న, గర్వము లేదోయన్న, నిర్వాహించియున్న
యుర్వి పంచమునున్న ॥ఏకాపూర్ణమా॥

5. రూపూలేదన్న, యేపూలేక రూపెలేదు, రూపూలేదన్న, కోపము
తాపము సున్న, రూపులు యేపులుమన్న, దాపై యున్నదిరన్న,
తప్పక నిజమోయన్న, ॥ఏకాపూర్ణమా॥

6. పుట్టిబోదన్న, వట్టీదీ, ఘట్టీదై యున్న, పుట్టబోదన్న, పుట్టదు గిట్టదురన్న,
ముట్టుకు మూలమిదన్న, నట్టానడుమనుసున్నా, పెట్టదుర, పెద్దన్న
పుట్టబోదన్న. వట్టీది గట్టిదై యున్న ॥ఏకాపూర్ణమా॥

7. వుత్తాబయలన్న, మత్తూలకెల్ల, సత్యాముసున్న, వుత్తాబయలన్న,
వుత్తదిత్సత్తెయున్నా, తస్తేజీవుడురన్న, మొత్తామిదంతసున్నా,
వుత్తది నిజమోరన్న ॥ఏకాపూర్ణమా॥

8. యేమిగాదది, నమ్మినవాని సొమ్మైయుంది యేమిగాదది, అమ్మ యిమ్మహిలోను సమ్మతించి, నాలోను రమ్యావరమిమ్మనె నే యిమ్యానా ప్రాప్తమనెను ॥ఏకాపూర్ణమా॥

9. బొబ్బిలిలంచున, ఆబ్బానాదానిమబ్బులెదు, బొబ్బిలందున, అబ్బా రామమూర్తిని, గొబ్బున నేగనుగొన్నను, దబ్బర లేకను గురుబో దిబ్బిన రాజయదాసుని ॥ఏకాపూర్ణమా॥

నేనే లంజనుర

48. తత్వము

1. నేనేలంజనుర, నన్ గన్నానాదుడుర, నేనేలంజనుర, నావిన్నప మాలకించినవారులేరా ॥నేనేలంజనుర॥

2. యెన్నో జన్మంబులు, వచ్చిపోయినగాని, నన్నా జూచినవాడు, నానాదుడు, నేనున్నాస్థలము తాను గన్నాడతడు, నన్నుమననాము జేసినాడు, నాసన్నబిలము కావలున్నతడు, యెన్నో యుక్తులు పన్ని కన్నావారిని బట్టినన్ను పెండ్లాడినా, నా నాదునకు, నేనే లంజనుర, నన్ గన్నా నాదుడురా ॥నేనే లంజనుర॥

3. రెండు కొండలు వైని, జోడు పక్షులు పట్టి, దీర్ఘమై యున్నాడు నానాదుడు, పిండుపండు వెన్నెలలోను నానాదుడు, గుడికిరండి కట్టినాడు నానాదుడు, గుడియేడావడి వీధిలో నానాదుడు. నడి కుప్పమీదను నక్కకూంతకొట్టి, గుడిచట్టూదీపాలు, గుడిలున్నా నానాదునకు, నేనే లంజనుర, నన్‌గన్నా నాదుడురా ॥నేనే లంజనుర॥

4. అన్నామాటలు తనకెన్నడు–లేదుకాని, మన్నారన్న జేసిన మెట్టు వతడు, యిలను చిన్నెలుకాని ప్రసన్నాతడు–కన్నవారిని కడుపున గన్నాతడు తన్నుగన్న వాడిలయందు దాతావాడు, విన్నవారు వారులేక, కన్నవారులేక, సన్నాదరించీనా, నానాదునకు నేనే ॥నేనే లంజనుర॥

5. యింటిలోపల, త్రాసెలా తంటాలుబెట్టిన, మింటా జంగపువాడ్ని, జూచెనుర, పాడుముండాను వాడెంట దిరిగేనుర, నాటినేటికైనా నన్ను విడువాడుర, జోడు బాయకుండగ మేము తిరిగేముర, మూటీకి యెగువాను, కూటస్థుడై తాను, మేటీ దొరకు నేను మాటిచ్చి యున్నాను, ॥నేనే లంజనుర॥ నన్‌గన్నా నాదుడుర॥

6. యేడేడూలోకములు యేకరీతిగ మేము, నాటీకి నేటీకి యేలేముర, యీడుజోడు మేమెడబాయకున్నాముర, రెండు మూడు ఐదింటీలో యున్నాముర, యేడు మెట్లపైనున్నది నాగుట్టుర, దిట్టాముతో తనగుట్టూ దెలాసీన, బట్టబయటను నేను, నిట్టానైయున్నాను, ॥నేనే లంజనుర॥

7. నిబ్బరముగ రామమూర్తి పాదముబట్టి, అబ్బిన రాజయ్యదాసునాడు వారు బొబ్బిలిలో జన్మనీవాసముర, యిది అబ్బినవారికి జెప్పేరుర, మబ్బువడలించి యిది మీకు జూపేర మూటీకి యెగువాను, మూలమైయున్నాడు నాటీకి నేటీకి నానాదునకు నేను ॥నేనే లంజనుర॥

దాసోహం

39. తత్వము

1. దాసోహం దాసోహం పెద్దలకు నా దాసోహం సుద్దులకు నా దాసోహం దాసోహం దాసోహం.

2. దాసోహం. యూని మోసామైపోయ్యారు, కాసూకు కొరగాని దాసూలమూ యీశూనికృపయూని, బూసూరులందరు, దోసిల్లొగ్గి తెస్నూగానాకపోయేరు, దాసోహం దాసోహం పెద్దలకు, నా ॥దాసోహం॥

3. వాటమైసగూఱు, పీటాముజేరీన, సూటిజెలసీకొని దాటూరయ్యా, దాటించే, గురుపూబా యేటీకి నూటీకి, కోటిమందిసేవా జేసీవలే దయ్యా ॥దాసోహం॥

4. యిలను చింతతోట, కలనుగన్నది పేట, తలవాకిలున్నది, తలచారయ్యా తలగొలుకువులు రెండు, కలసి తెలసీతేను, యిలయందు యీ సత్తు, కల్లలైపోయింది, దాసోహం ॥దాసోహం॥

5. ఆశపాశములన్ని కోసి మోసముజేసి, నాసికాగ్రము మూసి చూడరయ్యా, యీసూని కృపవలను మోసమెన్నడు లేక, దాసులందు నీవాసులైయున్నారు ॥దాసోహం॥

6. వక్క నక్కావలెను పెక్కూజీవులుగల్గి చిక్కక దక్కాక యున్నాదయ్యా, దక్కినవారికి చిక్కిపీడిపోను, యుక్తివలన ముక్తి భక్తాలకెల్లాను ॥దాసోహం॥

7. స్థిరమాని నిరతాము, గురుపాదములు రెండు సిరసందు, నిలిపి తానుంచారయ్య, తరుగులేని పూర్ణభావమొందినవారు, పరమ పదవికిప్పుడు పాత్రులైయున్నారు ॥దాసోహం॥

8. దండిగురునిబట్టి అంటా జేరలేక, ముండాలువలె తాను యుండేరయ్యా అండపిండము లేక నిండియున్నది చూడు, ఖండఖండముగానూ యుండిపోయినవాడు ॥దాసోహం॥

9. నిర్వికల్పవరులు, సర్వాము తానని, యుర్వీలోపల త్నాలా యుందూరయ, మర్మము లేకను గురుపాదములు రెండు, సిరసను జేర్చి, పారము తరుగు లేనివారికి ॥దాసోహం॥

10. బోధాలొందినవారు, బాధాలుపడ లేక మేదీనిలోపల యుందురయ, హృదయము మందుగురుని వదలాక మదిలోను, పదిలపరచి గురుని బద్ధూలైయుందురు ॥దాసోహం॥

11. హంసాను దెలియాక, సంసారమనీయేటి, విసాలోబడి త్నాల యుందూరయా, హంసదంసమయ్యె, సంశయరహితులై, హంస లేక, పరమహంసలై యున్నారు ॥దాసోహం॥

12. సూతివద్దున కొంగ, స్వాతివానకు చిప్ప – యీ తీరుగను జ్ఞాను లుందూరయా, కోతి నెత్తిపైని నీతిగూర్చున్నాది, నాతినెత్తిపైని నాదాము వినరండి ॥దాసోహం॥

13. నీమానిష్టలు లేక, నిలచీయున్నది యేదో, కామాంధకారులై కానరయ, రామనామమంత్రి రహస్యాము దెలసీన, కామ క్రోధములన్ని ఖాలీపోయిన వెనుక ॥దాసోహం॥

14. యెండామావ్వులరీతి, యెండీపోయెను జగము, పుండరీకాక్షుని యెరుగారయ్యా, నిండు కుండలిలోను పండియున్నది చూడు పండు వెన్నెలలోను బ్రిబలీనవాడయ్య ॥దాసోహం॥

15. యీదర బొబ్బిలి రామమూర్తి గురుని పాదాము బట్టీన పాపథయ్యా వాదభేదమేది లేని ఖదళ్లీపత్రి రాజయ్యదాసుని ప్రార్థన వినండి ॥దాసోహం॥

యెంతపనీ

40. తత్వము

1. యెంతపనీ జేసినావుర, యీ వింతలంత సంతతమున వెంతపని జేసినావుర ॥యెంత॥

2 అంతరంగమూన నీవు, వింతలు గనుపరచినావు, మంతనమున కాంతలాతో, యీ వింతలు జేసినావు, పంతములాడాబోవు ॥యెంత॥

3. ఆడది మొగవాడు నీవని, జాడ తెలియలేరు యిలను, పాడుగుడికి జీవుడవని నాటికిని నిన్నూగన్న నేటికి నోమూసున్న ॥యెంత॥

4. సృష్టికి నీవు యిష్టుడవని, స్పష్టముగను నమ్మితిని, దెష్టసాక్షి రూపుడవై, అష్టప్రాణవము నీవై, సృష్టంతా యేలితివని, ॥యెంత॥

5. మొట్టమొదట శృష్టిలేదు, శృష్టికి మహాత్తులేదు, అష్టపాశ బాద్దుడావు, కష్టముల్ పాల్ బడితి వేర ॥యెంత॥

6. యెండమావులరీతి జగము, వుండిపోయిన మయుగములని, అండపిండ బ్రహ్మాండమంతట, ఖండా ఖండాముగాక, యుండినవాడెవడోయని, ॥యెంత॥

7. సరసులైనవారు యిలను, నిరతము గురుసేవ లెరిగి, తరుగులేని పరమ పదవి, సిరతము రాజయ్యాదాసుడు, మరువక సేవించెనురా ॥యెంత॥

అఖండ

41. తత్వము

1. అఖండ పూజలు పొందిన వారికి, సుఖంబనే పరమార్థమయా,
సుఖం జేసి గురు పూజలు పొందిన సుఖం లేదు తన కేలనయా
॥అఖండ॥

2. దండి గురుని బోధందిన వారలు, పండితులై పరమాత్ములయ,
కొండెములాడెడి, ముండలువలె తా తిండిపోతులై తిరిగెరయా,
॥అఖండ॥

3. నీమనిష్టలూ నిజమనుకొని, తన పామరత్వములు విడువర, యేమి
లేని పరిపూర్ణమందు, తా నీమము మక్కడ నిలువదయ ॥అఖండ॥

4. సాంఖ్యమంత పరిశోదన జేసిన నెంఖలన్ని విడిపోవునయ, అంకి
తప్పకా లెక్కలు జూచిన, నెంకలని. యిక అంకెలయ ॥అఖండ॥

5. తారకమును తన తత్వము దెలసిన, సారము నెనసి తెలియరయా,
కోరిక దీర్చె నీరజాక్షులని దూరము ప్రపంచ సహితమయా॥అఖండ॥

6. అమనస్కములో అతీతమిదియని, సమరాస మెరిగితె సాదులయా,
నిర్మల మెరిగిన ఖర్మము లేదని, మర్మము దెలసితే జ్ఞానులయ
॥అఖండ॥

7. ద్వాదసి బావనమే, దీనిలోపల బాదలుదీర్చే బోదలయ, సాదులకు
యాదారము యిది యని, నాదానందము లేనిదయ ॥అఖండ॥

8. పంచదశిని పరిశోధన జేసిన, యెంచితే సంచితమీడునయా,
కించపరచి, గురునింద వహించిన, సంచిత మిడువక యుండరయ
॥అఖండ॥

9. దర్పణమును రూపంటక యున్నది, అర్పణ మెదో తెలియరయా,
కర్పూరపు దీపమువలెను గురునకు అర్పణ రాజయ్యదాసుడయ
॥అఖండ॥

దప్పిదములు

42. తత్వము

1. తప్పిదములు తీర్చుమని గొప్పగురుని వేడితిని తప్పాలన్ని కాలిపోగా, నిప్పువంటి అచలమని, అప్పామాయప్ప నాతప్పాలు దీర్చుమాని నోప్పూకుంటిని నేను చెప్పకతీరదు తప్పిదములు దీర్చుమని గొప్ప గురుని చేరితిని ॥తప్పిదములు॥

2. మంచి గురువులని నామనసెంచి మిమ్ము గాంచితిని, వంచనములు జేసిన మీ మంచితనము విడువనని, సంచితములుబోయె మించి పూర్ణమిలో వంచాన జేసి నన్నుంచిన చాలును ॥తప్పిదములు॥

3. కోరిక, దీర్చెటి గురుని వరము నిమ్మని వేడితిని నీరజాక్షులనుచు నామది, కోరిగురుని జేరితిని దారాపుత్రాదూలు లేరాని మదిలోను, దూరాము జేసీనా బారాము నీదాని ॥తప్పిదములు॥

4. పతితపావన గురువులని, పాతవు జేసి నమ్మితిని మతులు సున్నా గతులున్న, మొత్తము యావత్తు నీసత్తైయున్నవని ॥తప్పిదములు॥

5. రాక పోకలు లేని పూర్ణము, లోకాములో నిండెనని నీకు నాకు లేక అంతట నిండియున్న నిజమిదని, లేక గల్గిన జగము, కాలై వెల్గిన, యేకాము దెలసీన, లోకాము లేదాని ॥తప్పిదములు॥

6. చక్కని గురుబోధయికను, మక్కువతో దొరికెనని, చిక్కులన్ని తెగిన తుదను, ప్రక్కనే యున్నదిరన్న, వక్కా నక్కా నన్ను చిక్కులు పెట్టేను, నిక్కాము దెలసీన యెక్కాడ లేదని ॥తప్పిదములు॥

7. హంసను దెలియాక నేను హింసలోనే యుంటినని, సంశయము వీడితేను, హంస లేక పోయెనని, హంసాదంసంబయ్యో, సంసాయ రహితులై హింసా లేక పరమ హంసాలై యున్నారు ॥తప్పితములు॥

8. సోహమనేదానికి, యీ మోహము సంసారములు, ఆహో యీ తనువునకును–సోహమెటులు వచ్చెనని, సోహో మోహము రెండు ఆహంసవంచెయ్యి,సోహోము దెలసీన, మోహాం లేదాని॥తప్పిదములు॥

9. జగము నాల్గు యుగములని, పగలు నాల్గు జాములని, నిగమ వేద్యునిగనలేరు, మగువతో మాట్లాడలేరు, తగులు మిగులు నాల్గియు మూలులేవాని, జగము నిండియున్న రాజయ్యదాసుడు– తప్పిదములు దీర్చుమని, గొప్ప గురుని వేడితిని ॥తప్పిదములు॥

తానిల్లే

43. తత్త్వము

1. తానిల్లే తనవారిల్లే, తలవాకిలి నున్నది, తల్లీ పిల్లలు రెండు–లేనిల్లే తనవారిల్లే॥

2. యీసగాడు జీవుడై దోషమైయున్నాడు, జీవిడీసుడైన మోసాము లేకాను ॥తానిల్లే॥

3. దాసోహ మంటాడు, యీసుని యెరుగాడు, ఆశపాశములన్నీ కోసీన యీసగాడు ॥తానిల్లే॥

4. ముల్లోకములోకెల్ల మూలామైయున్నాడు, తలపుతానేయని, తత్త్వమెరిగిన లేడు ॥తానిల్లే॥

5. తాను జీవుడైన, తత్త్వమిరువైయైదు, తన తత్త్వమారోది తన్ను గన్నాలేడు ॥తానిల్లే॥

6. అమనస్కా–తారకము గమని చి చూచిన, నీమనిష్టలు లేక, నిలచియున్నది యేదో ॥తానిల్లే॥

7. యెరుక తానై యున్న, పరిపూర్ణమందూన, మరపు తెరపులు లేని, మార్గ మెరిగినాచాలు ॥తానిల్లే॥

8. దీపదూపములనే, అర్పణంబులు యెరిగి, రెపన్న మాటకూ రూపు లేదని యెరిగి ॥తనిల్లే॥

9 కర్పూరసిఖ రెండు కాలిపోయిన విధము–దర్పణం చేసిక, దయను గన్నా గురుడు ॥తానిల్లే॥

పట్టండీ

44. తత్వము

1. పట్టండి పాముని కట్టండి, దాని కట్టీ చెంగులు రెండు దిట్టముగ ముడివేసి ॥పట్టండీ॥

2. ఘట్టీ సాద్గుగుని జేరి, గుట్టూగన్నట్టివారు, ముట్టే తన మూలమాని, పుట్టానున్నటి నాగుని ॥పట్టండీ॥

3. పుట్టకు తొమ్మిది తూట్లు, లొట్టలన్ని బిగియించి ముట్టూ అంటూ లేక, సృష్టికి మూలముదాన్ని ॥పట్టండీ॥

4. గురుపాదుకులు రెండు, గురుతూగన్నటివారు, నిరతము శ్రీవణా నందని, పూణూలై నటివారు ॥పట్టండీ॥

5. మనసూతలపులు రెండు, యెనసీ పక్కటిజేసి, అనయము సోహాము లోను, తను మనములు దారబోసి ॥పట్టండీ॥

6. దంట నాగస్వరము, బెంటబాయకనూది, అంటీ అంటిక పాము, ఇంట జేరియున్నదాన్ని ॥పట్టండీ॥

7. జోడు పక్షులు రెండు, కూడి యేకము జేసి, సాడీ నడివీధినున్న, కోడితాళ్ళు మని దాన్ని ॥పట్టండి॥

8. చుట్టూ సైకలు పుట్టా, గుట్టుగన్నా పుట్ట, నట్టనడుమను తట్ట - వట్టి దేర యీా బట్ట ॥పట్టండి॥

9. ధరనూ బొబ్బిలి వాస, పురము రాజియదాస, తిరుణామి దే నివాస, పరమాత్మనుసోస, పట్టండి పాముని కట్టండి, దానిదట్టీ చెంగులూ రెండు దిట్టముగా ముడివేసి ॥పట్టండి॥

వుండబోమం

45. తత్వము

1. వుండబోము, మనముండబోము, కడాకుండబోము, యడబాయకే రాముని మరువక దలచిన, వుండబోము మనముండబోము, మన ముండబోము, కడాకుండబోము॥

2. దండిస్నానములు మెండుగ జేసిన, నిండు సమాధిలో యుండిన లేదు, అండపిండ బ్రహ్మాండమంతట నిండు పూర్ణమని, నిజమని దెలసిన, ॥వుండబోము॥

3. జపములు తపములు వుపవాసంబులు, నిపుణులమని తానిలచిన లేదు, కపటము లేకను, గురునకు అర్పణ, కర్పూరపునిఖ కాలిన విధమని ॥వుండబోము॥

4. దాసులమని, గురుపాచన లేకను, కాషాయంబులు కట్టిన లేదూ, దోషములన్నీ నాశము జేసిన యీసు జేగురుడు నివాసము దెలసిన, వుండబోము మన ముండబోము యెడబాయక రాముని మరువక దలచిన ॥వుండబోము॥

5. గురుకూటములో మరుగులు తెలియక, గురునకు సేవలు జేసిన లేదు. యిరువురు తరుగులు యరుగులు లేకను, నిరతము పూర్ణానందము నొందిని ॥వుండబోము॥

6. బోదలు పొందిన బాధలు లేవని వాదించిన మది నెరుగక లేదు, నాదానందము మీ మీదుగనున్నది, పాదు దెలసితే, బాదలు లేవని ॥వుండబోము॥

7. నీమనామములు నిజమని నమ్మిన, కామక్రోధములు కాల్చిన లేదు – నేమిలేని పరిపూర్ణంబంతట, నీమము లేకను నిలచియున్న యున్నదని ॥వుండబోము॥

8. మేడలో గురుతులు పెండుగ వేసిన, బూడిద మేనుకు బూసిన లేదు, పాడుగుడే తన బూడిదై యున్నది, మేడలోపలను మర్మము తెలసిన ॥వుండబోము॥

9. కపటాత్ములకిది, మటమని తెలియక, నటనలు యెరుగక నిలచిన లేదు, కపటము గురురాజయ్యకు అర్పణ మటమేయిదియ మర్మము తెలసిన, వుండబోము మన ముండబోము, యెడబాయక రాముని మరువక దలచిన ॥వుండబోము॥

గురువర్యా

46. తత్వము

1. గురువర్యా నామాట పరదారి జూపండో, గురువర్యా నామాట పరదారి జూపండో, సరసనుయున్నా ముక్తికాంతకు, స్తావర మేదండో గురువర్యా నామాట ॥పరదారి॥

2. అండపిండ బ్రహ్మాండంబంతట నిండే యున్నదిర, నిండిన నిజగురు బోదలు పొందితే అందే యున్నదిర, గురుశిష్యానామాట నివు నమ్మియుండుమురా ॥పరదారి॥

3. మీకూ నాకు లేకున్న పరాత్పరు నిజమును తెలియదండో, ముఖ్యమైన పరమార్థం బిదియని మూళము దెలుపండో గురువర్యా నామాట ॥పరదారి॥

4. ఏకమైన పరవస్తువయందున లోకంబున్నదిర, లోకము రెండని ఏకంబాకటని, మూటిని దెలియుముర, గురుశిష్యానామాట నీవు నమ్మియుండర గురుశిష్యానామాట ॥పరదారి॥

5. అందను త్సందము లేకను యున్నా అతీత మేదండో, యీ సందేహము నాకిడి పోయ్యె యిక సాధన మేదండో, గురువర్యా నామాట ॥పరదారి॥

6. హృదయ కమలమున వదలక తనకడి, ముందే యున్నదిర, ఆ సందేహము విడనాడిన వారికి పొందే యున్నదిరా, గురుశిష్యా నామాట నివునమ్మియుండరా ॥గురుశిషా॥

7. పంచభూతములు మించియున్న పరిపూర్ణంబేదండో, యీ సంచితములు విడిపోయే కొంచము మార్గము జూపండో,గురువర్యా నామాట పరదారి జూపండో ॥గురువర్యా॥

8. తను మన ధనములు, గురునకు వినయము దారబోయ్యవోరా, అనియము గురునకు వినయము తన మనసులో యుండుమురా, గురుశిష్యానామాట నివ్వునమ్మి యుండరా ॥గురుశిష్యా॥

9. మనసులోను, మనసై యున్నపుడిక మార్గంబేదండో, మును నేనెరుగని అనయమునాలో, యున్నది చూపండో, గురువర్యా నామాట పరదారి చూపండో ॥గురువర్యా॥

10. అన్నది విన్నది కన్నది లేదని, వున్నది నిజమనరా, నన్ను నేను నేనెరిగిన రాజయ్యదాసుని వాక్యాముర, గురుశిష్యా నామాట నివ్వునమ్మియుండరా ॥గురుశిష్యా॥

అంతటను

47. తత్వము

1. అంతటను నిండెనని, మంతనము యీడేనని, కొంతమందికీ తెలియను, సంతతము గురుని, చెంత జేరినట్టి వారికే ॥అంతటను॥

2. కృతయుగమున నందు విష్ణు త్రేతయుగమందు రామ సీతా రామానుజనేయులు, పొందిన బోధ, పొందినవారికందును ॥అంతటను॥

3 ద్వాపరమందు కృష్ణా, యీ బోధ రుక్మిణికి, దాపునున్నది జూపెను ప్రపాయముతో రూపు లేదని జెప్పెను ॥అంతటను॥

4. యుద్ధవుని పాద్మములు - ముందు సేవించెనని సిద్ధార్థైవెలా గొంటెను, (శ్రీ)దరులుగన్నా రద్దూ పాపించమానిరి ॥అంతటను॥

5. శ్రీదరులు శిష్యుడని, యూదరా సివరామ దీక్షితార్యులు యిలలో, బోదాదికార మొందిన మేదినీలోను ||అంతట||

6. నూటికి కోటికి యీ నూటు దెలసినవారు–దాటియున్న వారందరు, కూటమున జేరి, నూటు దెలియకాను జెడుదురు ||అంతటను||

7. కలియుగమునందు యిది, కల్లయని నమ్మని, కలకాలములు కల్లని, యిల యందు పూర్ణమూళమని నీకు జెప్పెను ॥అంతటను॥

8. యిప్పుడిది శిష్యులకు మెప్పుగను బోదనిచ్చి తప్పునని జనన మరణము కర్పూర సిఖని, అర్పణము గురునకిమ్మని ॥అంతటను॥

9. పట్టుకాయిల గురుని పట్టి తింటినాయిల తేనె పట్టు, కొంటె తనము చేత, కంటిని అంటియాకుల రాజియ్యదాసుడానుయ ॥అంతటను॥

మెంతకనం

48. తత్వము

1. మెంతకను సేవిన్నవింతూనూ, యీ మంతనంబున కాంతలకు పెత్తనములాయెను – సంతతము గురు చెంత జేరక, అంతరాత్మని తెలియనేరక యింతులను గూడంగ, రతివుపరతులు సలుపుచు నుందురెప్పుడు, మెంతకని సేవిన్నవింతూనూ యీ మంతనంబున కాంతలకు పెత్తనము లాయెను ॥మెంతకను॥

2. పెద్దలను దూషింపసాగిరీ, మొద్దైదుకొడుకులు బుద్ధి తెలియక గుద్దులాడిరీ, వద్దనున్నది తెలియనేరక, మొద్దువలె మెదిరించి, తిరిగేరు, రద్దు ప్రపంచమును నిజమని,వద్దనున్నది వదలుకున్నారు॥అంతటను॥

3. నీతివాక్యములాడి తిరిగేరా, యీ మంతనంబున, నాతివలపుల యందు జిక్కెడు-కోతివలె తన వింతలన్నియు, ఖ్యాతియనుకొని, జెప్పచుందురు, మాతి తనలో యున్నదెరుగక, మోహితదెలియరు భూతలంబున ॥యెంతకను॥

4. సతులు సుతులు వాతులు స్నేహితులు - యీ మంతనంబున, మతులుచెడి తన హితునిగోరేరు, అతుకుబ్రతుకని మతిని దెలియక సతతము గురు చెంతజేరక, హితులు వెంబడి తిరిగె, వెధవుల గతికి మూఢము తెలియబోరిక ॥యెంతకను॥

5 ధరను బొబ్బిలీ పురము నీవాసం, యీ మంతనంబున, గురుడు దెల్పిన వాక్యమే శాస్త్రం, యిరుగు తరుగులు లేని రాజియదాసు గురువుని జేరినందుకు, మరుగు జూపిన రామమూర్తిని, మరువక జపియించు చుంటిని ॥యెంతకను॥

అపురవం

49. తత్వము

1. అపురమూ సంపదలు కాపురమురా, యేపులేక వెలుగు చున్నదీ, నాపురమురా, అపురము సంపదలు కాపురామురా, దాపున యున్నది యేడ, తప్పక దానిని జూడ, చూపుల కిటికీల్ జోడ రూపులేని మూవాడ ॥అపురము॥

2. తానెవ్వు పుట్టుగు లేని స్థలమూనాపురమురా, అపురము సంపదాలు కాపురామురం, నీవ్వూం నీలో చూడు, రావుయెన్నటికై న-పోవూను ఖర్మాలు, దూరావు నీలోను ॥అపురము॥

3. యేమిలేక వెలుగు చున్నది నాపురామురా, ఆ పురమూ సంపదలు కాపురామురా నమ్మిన వారికి సొమ్ము నమ్మని వారికి దుమ్ము, దిమ్మలారా నామాట నమ్మితే నిజమానమ్మ ॥ఆపురము॥

4. పతన మెన్నడు లేనిది అది నాపురామురా ఆపురము సంపదలు కేపురామురా, రుతువు లేని మావాడ, పతనము లేదూ చూడ, సత్యమున్నది మొత్తము – నిండినవాడ ॥ఆపురము॥

5. కోపతాపమూలు లేని, నాపురంబురా ఆ పురము సంపదలు కాపురామురా, కాపరి బొబ్బిలివాడ, నాపైనున్నది మేడదాపున రాజియ్యు తప్పక వానిని జూడ, ఆ పురము సంపదలు కాపురామురా యేపు లేక వెలుగు చున్నది నాపురామురా ॥అపురము॥

రమ్మాని

50. తత్త్వము

1. రమ్మానినా గురుడు నమ్మియున్నవాని పమ్మానని చెప్పినను న్యాయమా, నమ్మియున్న గురుని మర్మము జూపక, సొమ్ము నా కిట్లవును దేశిక ॥రమ్మాని॥

2. చెపలత్వా ముడిగితే, కృప జేశి మెుంది, నీ జప మెుందుకే నీకు నిష్కళ దాపున్నది జూపి, యేపు లేదని జెప్పి చూపు నిల్పవే జీవరత్నమా ॥రమ్మాని॥

3. నన్నూ నే నెరుగాక నిన్ను నేనడిగితిని వున్నదని చెప్పక న్యాయమా, తిన్ను గనినవారు ధన్యులై యుందురని ముందు నివు చెప్పితివి దేశిక ॥రమ్మాని॥

4. గురువు శిష్యులు రెండు గురుతొక్కటై, నేనుకు మరుగెక్కడున్నాది శిష్యకా, తిరుగు యిరుగులు లేని పరముకిది త్రోవని, స్థిరబుద్ధి నొందావె రత్నమా ॥రమ్మని॥

5. పరము బ్రహ్మంబని, బ్రహ్మమె పరమని మరుగు జూపించాక న్యాయమా, గురువు నీవై యున్న గురుతూ లేకున్నట్టి, మరుగు జూపించుమీ దేశక ॥రమ్మని॥

6. సందేహా వందనము రెండు విడనాడి నీముందూ యున్నది జూడు శిష్యకా. యెందు జూచిన సందు లేకను యున్నది జూడు సందేహ మొందకే రత్నమా ॥రమ్మని॥

7. చూపుచే తన్ను జూచిన వారికి, రూపు లేకున్నది న్యాయమా, పాపపుణ్యముచేత పాపినైనైతిని, ఆపదలు తొలగించు దేశక ॥రమ్మని॥

8. తొలి వుపదేశములు మళ్లీ జెప్పినగాని కల్లయనుకున్నావు శిష్యక, పొల్లు దంచిన బియ్యమెన్నాళ్లు చెరిగినా పొల్లు యెగిరినరీతి రత్నమా ॥రమ్మని॥

9. నన్ను గన్నవారు నాయన్నలై శేను, నన్ను విడిచేతురు న్యాయము, కన్న గురువులు నన్ను మన్నించి యీ త్రోవ జూపి పర మొందించు దేశక ॥రమ్మని॥

10. ఒప్పు తప్పులు దేరే గొప్ప బోదలు నీకు చొప్పి చెప్పితిని శిష్యకా, తిప్పలు రెండు మెప్పులని తిరిగేవు తప్పించుకో జీవరత్నమా ॥రమ్మని॥

11. తప్పు ఒప్పులు గురుని కర్పణంబని, నన్ను ఆదరించక నీకు న్యాయమా, కర్పూరశిఖి రెండు కాలిపోయిన విధము తప్పులు క్షమియించు దేశక ॥రమ్మని॥

12. సుందర బొబ్బిలి, శ్రీధర రాజయ్యదాసు గురువుని జేరు శిష్యకా, భేదాబేదము లేని బోధ నీకిచ్చేను, మోదమందవే జీవరత్నమా ॥రమ్మని॥

పల్కవేమే

51. తత్వము

1. పల్కవేమే, ఆత్మనాతో అల్కలెందుకే, అల్కు పల్కు చిల్క లేదు, పల్కుచున్నది, తేనెలొల్కు, నలువు తెలుపు-నీలమద్య, నిల్కడెరిగి, పల్కుకుంటివి, పల్కవేమే ఆత్మనాతో ॥అల్కలెందుకే॥

2. యేడుగడచి, మూటికావల, జోడు పక్షులు గూడి కోటలో, పాడు చున్నది పరమహంసను, గూడినా నిజపదవి దొరుకును॥పల్కవేమే॥

3. మనసు మర్మమెరిగి మదిని, తను మనములుదీర గురుని, అనయము గురు ఆత్తలోను, మనసు నిలిపి యుంచెచాలును, పల్కవేమే ఆత్మనాతో ॥అల్కలెందుకే॥

4. నాదినీదని భేదమొందక, యేదిలేదని మోద మొందిన, వాదమేది లేదు, నాదాతీతమె నిజగురుని మహిమ—పల్కవేమే, ఆత్మనాతో ॥అల్కలెందుకే॥

5. పూర్తిగురు కటాక్షమొంది, సూన్యమైన ఆత్మనిలిపి తన్ను మరచి కేవలాత్మతీతుడై, రాజయ్యదాసుడు పల్కవేమే, ఆత్మనాతో ॥అల్కలెందుకే॥

అందదుగా

52. తత్వము

1. అందదుగా తన నిజమేదో, అందరికిది అనుభవమైనది మదికందదుర తన నిజమేదో.

2. నిర్వికారుడట, నిరంజనుండట, సర్వభూతములూ సాక్షియట మర్మ మెరుంగని మాయా గురువులు, యెరిగించెదమని యెట్లనియెదరో ॥అందదుగా॥

3. యంత్రముగాదట తంత్రముగాదట, కొంతమందికిదీ మంత్రమట మంత్రము తంత్రముగా యెంత్రము యెరుగక, యెరిగించెదమని యెట్లనియెదరో ॥అందదుగా॥

4. పరిపూర్ణంబట, యెరుక లేనిదట, యెరిగించిన సద్గురుడుగలండట, మరుపు, తెరపు రెండెరుగని గురువులు - యెరిగించెదమని యట్లని యెదరో ॥అందదుగా॥

5. పుట్టదు గిట్టదట, నిష్టలు లేనిదట, నష్టము యెన్నడు గానిదట - పుట్టుగిట్టు రెండెరుగని గురువులు - యెరిగించెదమని యట్లని యెదరో ॥అందదుగా॥

6. అందదు పొందదట, పొందిక లేనిదట, సుందరులకు అదీ అందునటా, బంధము విడువని మాయా గురువులు, యెరిగించెదమని యెట్లని యెదరో ॥అందదుగా॥

7. జ్ఞానముగాదట జ్ఞానముగాదట, సజ్జనులకదీ సూచనట, జ్ఞానాజ్ఞానము యెరుగని గురువులు, యెరిగించెదమని యెట్లనియెదరో ॥అందదుగా॥

8. దాపున యున్నదట, చూపునకందదట - చూపరులైతే జూచునట
చూపులోను లోచూపు యెరుగక, చూపించెదమని యెట్లని
యెదరో ॥అందదుగా॥

9. గురువులు శిష్యులట, గురుకూటంబట, తరుగులేని పరిపూర్ణులట,
పూర్ణాత్పూర్ణాము యెరిగిన పిమ్మట మరుగు యిదేయని రాజయ
దాసుడు ॥అందదుగా॥

అంతటా

53. తత్త్వము

1. అంతాట దిశలందు, ఆవరించిన పరమాత్మ యక్కడ యున్నాడే,
సంతాత మొకరీతి, చింతా లేమియు లేక, చెంతానున్నది తెలియవే,
అంతరంగుడు ఆత్మనాత్మకతీతుడై లో వెలిని దిరుగుచు —
స్వాంతానైని స్తేమున అనంతరూపుడే తెలియ మనసా —
॥అంతాట॥

2. కాయాను మాయామై, పోయ్యేటప్పుడు పరమాత్మ యెక్కడ
యున్నాడే, హాయీగా పరమాత్మ కాయామేమియు లేక, ఏమ
జగమని తెలియావే, కాయమే మాయనుచు మదిలో హాయీగను,
పరమాత్మ అంతట, మాయచేత నమర్మామునుగని బాయకుండవే
మాయమనసా ॥అంతాట॥

3. తృత్తుచిత్తులుగాని, నిత్యాము అంతట, సత్తమెక్కడ నున్నడే,
సత్యాములోపలా తృత్తూచిత్తులు రెండు, నిత్యాము మది నమ్మావే,
వృత్తదీ బయలనుచు మదిలో, సత్యమని నమ్మినవారికి చిత్తు
జీవుడ నిత్యుడని, తాసత్యమని నమ్మావె మనసా ॥అంతాట॥

సృష్టిపుట్టకముందు దృష్టి లేని జగము-యట్లాగు సృష్టోచ్చేనే, ముట్టు మూళము లేని ముట్టాని యనియేరు సృష్టి అట్లని తెలియవే, పుట్టు గిట్టులు లేని బ్రహ్మము, పుట్టదని నీమదిని నమ్మము, వట్టి మాయా ప్రపంచ మని నీగుట్టు దెలియదె, మాయ మనసా ॥అంతాట॥

నాలో నీలోయున్న నిజమేదో, తెలియక పాలుమాలకయుంటివే, జాలాము కాలాము మూలాము లేనెరుక, వాలాలాడుచునున్నాదే, కల్లయీజగమెల్ల సున్నది, యుల్లమున పొల్లనుచు మదిలో, తెల్లదరచిన వెన్నవలె, నీయుల్లము తరచంగ దేలును ॥అంతాట॥

యేమూగాడచి కాడమేడాలోపలనున్న వాడెవ్వడో యెరుగక, చూడుపాడుచునున్నవాడె సోహంబ్రహ్మ, నాటకదారుడని మూడు గుణములు విడచి తనలో జోడు పక్షులు, గూడి కూటమి - జాడదెలసినవాడె గురుడని కూడియుండవె మాయ మనస ॥అంతాట॥

కాలాకాలముకల్లా కాలాముయనీనా, మూలామేదో తెలియదే, కలియూక తెలియాదు, కల్లాజగములన్ని కాలిపోవును తెలియావే కీలుగురుడని, చాలనమ్మిన మేలు పొందిన వాడవైతే, మూల మేదోగన్న రాజయ్యదాసు నేలిన చాలు మనసా ॥అంతాట॥

ఓన్నమన్నివా

54. తత్వము

ఓన్నమస్సివా ఐదక్షరములతో ఆరంభమాయెనే వుయ్యాలో, రక్షకుడు చిన్మయుడు తొట్టిలోపల తాను వుగుచూనున్నడే వుయ్యాలో ॥ఓన్నమస్సివా॥

2. పంచాక్షరీ మంత్రిపటియించినా వారి సంచితము ... లగునే వుయ్యాలో, మెంచి ఐపక్షురాల్ మించి ప్రా...ములోను, ఆడ చూ నున్నాడే వుయ్యాలో ॥ఓన్నమన్నివా॥

3. మన్ను మిన్నూ నీరు అగ్నిలో నాలుగూ కొల్లగాపించనే వుయ్యాలో మనసులో సోహము రెండు మెరసి గట్టిగ గట్టి, తొట్టి గావించనే వుయ్యాలో ॥ఓన్నమన్నివా॥

4. అండపిండము రెండు ఆతట్టు యీతట్టు వుండుగావించేనే వుయ్యాలో, వుండచూచిన గురుడు నిండు సామాదిలో, స్థాగుచూనున్నాడే వుయ్యాలో ॥ఓన్నమన్నివా॥

5. మెరుపూ తెలుపూ నలుపు పచ్చపసుపులు మీద పవ్వలించున్నాడే వుయ్యాలో, మరపు తెరుపులు రెండు, నిరుపమానిసమైన మెకతా నన్నాడే వుయ్యాలో ॥ఓన్నమన్నివా॥

6. జాగ్రితా శ్వప్నసూసుప్తి మూటిని గూడి – సాత్ముడై వున్నాడే వుయ్యాలో, తుర్యామునకాతీత నిర్వికారములోను, తన్ను మరచున్నాడె వుయ్యాలో ॥ఓన్నమన్నివా॥

7. నిర్మలంబైనట్టి ఖర్మజీవుల కెల్ల, కారణంబైనాడు వుయ్యాలో, ధర్మ ఖర్మలు లేక నిర్మలాత్ముడు ప్రభుడు సర్వము తానాయెను, వుయ్యాలో ॥ఓన్నమన్నివా॥

8. యిట్టి మర్మముగన్న, ఘట్టిగనులెవ్వరైన, పట్టునేమో బోధ వుయ్యాలో, వుట్టిలోపల చట్టి, చట్టిలోపల పాలు, పాలలో వెన్న వలె వుయ్యాలో ॥ఓన్నమన్నివా॥

9. తరచ తరచక వెన్న తేలిపోయినా వెనుక, తరచంగ నేలనే వుయ్యాలో, మరుగు యెరిగిన గురుని దారిజేర రాజయ్యదాసు శ్రమదీరెనే వుయ్యాలో ॥ఓన్నమన్నివా॥

55. తత్త్వం

అక్కారో వినవేయి బొక్కా మొక్కడు సూటి కెక్కియున్న కాదాను మక్కువగల్గి పక్కా చిక్కులు నిండేను, వక్కాదాని యందు పక్కా జీవులుగల్గ – నెక్కాడెక్కడ తానై, పిక్కాటిల్లుచు నున్న, భక్తిగనుగురు మొక్కా తెలియక, చిక్కిమాయను బొక్కి యుండిరి, కక్కసులకిది దక్కదని, పెంపెక్కు నార్యులు నొక్కి చెప్పిరె ॥అక్కారో॥

తనువానిత్యంబగు, తనతో గల్గిన జగము తలపాన నిత్యాముగా, ధనధాన్యసంపత్తుల నృత్యంబాయెగా మనుజనులీది, గనలేక భ్రమ నెంచెగా, గాఢాస్వప్నమును వీడి, జనుజాగ్రితనుగాను, గొన నావారలు మరలా గనుగోన లేరిహాము – అవయ మొకరీతిని తెలుసుకునని, సనకసాదులు బల్కిరి, వినుము గురుచే గనినవారలు జననమరణాంబుధిని గడతురు ॥అక్కారో॥

సుభక్తియును విడసి గురు గోప్యమును దెలసి, గురునీ సంతతము గొలచి గురునీ చేగూడి – గోపార్థమును వడసి, గురువాజ్ఞలో గూరయా తీరాముగా నిలచి యరమర లేకిపుడు యార్యుల చెంతాను, నిరతా శ్రివణానంద నిపుణూలైన సద్గురు, కరుణతో త్రివిధ దీక్షలుగొని, తరుగు లేకను గురుని పదములు – మరుగు జేరియు, పరము గనినను, బారమయుగ సంస్మరణ యెప్పుడు ॥అక్కారో॥

పంచాభూతంబులు మించి వెల్గె జ్యోతి, పొంచి పొంచి గాంచినా, సంచితామునుంచి యెంచి జూచినా. వంచనామూలద్రుంచి చెంచల మడచిన, కాంచనాదులు కల్లాటంబు తనలో తెలసి యుంచు కంతయు బ్రామానుంచాక. పరమాత్మ పంచవన్నెలు మీరి యున్నది, చెంచలులకది గానరానిది, యెంచిగురు కారుణ్యా మొందిన మంచివాళ్ళి కాంచనగునది ॥అక్కారో॥

5. షోడాషడ్ చక్రముల జోడూ బాయక యుండి, కూడియున్నా జాడాగా, యెవ్వరికీ పై మేడాలోపల యుండగా జాడగనిన, వారె ప్రత్యాఘాత్మగా, మేడ జూచిన వాడే, తోడూ నీడై యుండు మూడూ యేకంబైనా మూలాము దెలియనసి, ఘాఢచూడగ కీడు తొలుగును - గాఢనిద్రియు తోడు మొలగును - వీడ నుండిన తానె వెలగును - మూడలకు కడు గూఢమైచను ॥అక్కారో॥

6. అష్టాతనువులుగాక, అష్టాత్మలనూగాక, సష్టా లేమియు లేకను - శ్రేష్టంబైన, అష్టామూర్తులుగాకను, అష్టాంగములు-అష్టాదిక్కులు గాకాను, అష్టాపురంబులు, అష్టామదంబులు స్పష్టలయంబులు, నష్టామేమియు లేక, అష్టదళ మద్యాంబు నందున స్పష్టముగు యమల ప్రకసితము, నష్టిలేకను వెలుగులోపల, అష్టసృష్టులు అంటాకున్నది ॥అక్కారో॥

7. రాకా పోకలు లేక యేకారీతిగ తన నిరాకారామై యున్నది, భూతాంశము యేకాలమున లేనిదీ, తత్వగుణాలోకములు గానిది, పాకాటముగ నెన్ని ప్రభలీన నణగని. ఏకమై యనేకం కానున్నది, జూడు జూడ శ్రీగురు కటాక్షము గల్గిన వారికి తెలియందగును గురుసాజ్ఞచే గాక యితర సాభ్యాసములచే, కాదు కాదెన్నటికి తెలియుదు ॥అక్కారో॥

8. సురలాలో నరులాలో గిరిలాలో ధరణులో జలములో వాసులాలో జూడగదె, చరాచరులాలో తరులాలోను - దేహాధరధరములో వారిలోను, మునిలో వారిలో చారులో నారులో, నీరులో పాసులో, పోరులో పారామార్థికములో లేగు లేరుగ లేక తానై మీరి యున్నది, గోరువారికి, చేరి నిజగురుదారి తెలసినవారు పుడమికి, రాదుమరలను ॥అక్కారో॥

9. జగమూలజననాము, యగణీతమును దెలియనగునె బ్రిహ్మేంద్రులకు
యీగతిగలిగె ననుట - నవ్వులచేటూకు, సాగరము దీసంతు
దెలియుటకు, యుగయుగములు పుట్టె తగు వెందూపోయెనో
తనపాటి గురూజేరి, భుగులు దీసుకొనిన, ముగియకను ముగియింపు
చున్నది, యెసిని దెలియన సాధ్యమైనది, తగిన వారికి వగపనగునది
తగిన ఆప్యుల బోద సుమ్మది ॥అక్కారో॥

10 నీటి యందున కిరణ్ని తాటి యందునా పాము బాటా యందు
మోసుగా రవి కిరణను ధాటినట్టి తారకముగా, పాటిలు శశికి
సాటి. కొమ్ముల రీతిగా, సాటిగల వంధ్యాసుతుని గన్నట్టి,
బ్రాంతితో యీ జాగామా యెగ, తేట తెల్లము యెరుక,
నాటకంబనియెసు, యిది ముమ్మాటికిని పొరపాటులేకను దాటి
నిజగురు కరుణ జెందిన, తేటపశు సంశయము లేదిక ॥అక్కారో॥

11. మూలాము లేకాను, వాలాయముగ తానై మేనై వామలాడుచు-
కీలెరిగిన, తానై సెలిపోవుచు - నాటు కాలమాలై మారిపోవుచు
ఘూతిల సెరిసిన యోకాలమందున, సీలో వెలుపలు నుండి, యేటి
గానుండి, చాలుచాలని చెలి పరమును - మూలగ గురుని చేగని,
మూలమూ లేనిదే, దేహమని కాలమొక రీతియును గడుపుచు
॥అక్కారో॥

12. ద్వాదసిసోడసి పాదుదెలసి సీవ్రూ, భాదలన్నియు పీడావే, ఆదీ
అంత్యామేదిగాకను యుండవే, వాదాబేధగాదా నెడబాయవే,
మేదనీలోపాల, వేదా వేద్యునిపాద, వ్యాదిమాగాదరు, యారాదన
శాయవే, మాది మీాదని, భేద మెదక, సూడిమోపను సందు లేకను,
పాదుకొని బ్రిహ్మంమంతట బ్రిబలు చున్నది. పరమ గురుతిద
॥అక్కారో॥

13. గురుభక్తి వీడ్కాక గురువాక్కు మరువక. గురుపూజలను
జేయుచు గురునకు దీపధూప, గంధము నొసగుచు మరువక,
పత్రిపుష్పాక్షంతలు నిడుచును - గళము నవకుళ జాజిమాలిక
నిడుచును-సరలీ తాంబూల దక్షిణ లొసగి-సద్భక్తి కరమున
సిరిపాదమురి భుజంబుగ సహగ ధరను మోపగ దండమిడి,
ప్రదక్షిణంబులొనర్చి, గురునకు కరము వేడి నభయ మొసగును
తరుగులేని పరము జేర్చును ॥అక్కారో॥

14. ఆకారముగ సాంప్రదాయాక లక్ష్మణ-నీకు దెల్పితి వినవే,
లోకమున, పఖ్యాతత ప్రభలు నీవె, యేకాలమూ లేకా త్రాన్నై
యున్నదే, నీనాకు సంకేతము దెల్పునీదే, ప్రాకాటమూ మళ్లీ
పెద్దికృష్ణబ్రహ్మ రాకాపోకాలు లేని రాజమార్గము దెల్పె, జోకతో
తిరునగరి, కృష్ణులు యేకమిదియని యూహ జేసియు,మూకతనులై
నైనచోటును, కాకినీకంబై వెలుంగుచు ॥అక్కారో॥

15. దీరూతాక్రిష్ణ దేశక చెంత, పరమార్ధదారీ యిది యని దెలసీన,
తిరుమణీలేట్టి కోటయార్యులు దరలోన, పరిపూర్ణతా వారి
భక్తాలకు దెల్పెను మరువక వారు స్థిరచిత్తులై యుండి యిరుగూ
తరుగూలేని, పరబాయసిదీయని మరుగు జేరి, మహాత్మన్మారిన
గురువార్యులు విరివిగను కాంతేటి నీరయ గురుపురార్యుల మరుగు
జేరియు నిరతమును రాజయ్యదాసునిమ్మది బల్కు వ క్యము
॥అక్కారో॥

మంగళ హారతి

56. తత్త్వము

1. అంగాలులంతా గూడి, బంగారుపీఠముపైని సృంగారించిన గురునకు, మంగాళం, మంగళామని అంగాలులంతా గూడిరి అంగాలింగములు, భంగామైనాయని వేడిరి, అంగాలింగములు లేవని, లింగమే భంగమని, అంగాలు సిరసుల పైని, మంగాళం మంగాళం మని, లింగాభంగామే జెప్పిరి, (శ్రీ)గురూరాములు, మంగాళమాని యానీరీ ॥మంగాళ॥

2. ప్రొద్దూన నిద్దురుగొని, గురువద్ద పాదములు ముద్దుసుద్దూలేరిగిన వారికి, మంగాళం – మంగాళామాని బుద్ధులు చెప్పి పంపిరి, అద్వైతాములో,రద్దు–ప్రపంచాము మానిరి,సుద్దూ లెరిగీన గూరు వద్దా నుంతూరెల్లప్పుడు, వోద్ద కెరిగీన వారికి, మంగాళం మంగాళమాని, ద్వైతా ద్వైతాము యిదియాని, శుద్దూగ మీకు దిద్దీ తీర్చి జెప్పితిని.

3. భక్తీయుక్తూలు లేని ముక్తూలుగలుగవాని, ముక్తీచే గురునీగన్న మంగాళం మంగాళమాని, ముక్తికి మూళము దెలియర, భక్తి యుక్తులు నిశ్కామని నమ్మియుండరా, నీకూ నాకూ లేకను యేకామై గురూపాదము లేకాగల్గిన వారికి మంగాళం మంగాళమాని, రాకానిరాకారంబాని, సాకారములో లేకాగల్గిన జగమానీ॥

4. సన్నాబీలాములోను యున్నవారెవ్వరనిన, మొన్నానే గన్నవారికి, మంగాళం, మంగాళమాని సున్నా జన్మాముమానీన, గన్నావారీకి, అన్నాది లేదూయానీన మొన్నానన్నా గన్నవారే యెన్నో యుక్తూలు పన్ని, నన్నూ గూడ, నావారికి మంగళం మంగాళామాని, గన్నావారికి సున్నాని, నన్నూటికి యెవరో కన్నా గూరూని జేరిరి॥

5. బోదాలొందినవారికి, బాదాలెవెందూనైన, వాదాములుడిగే వారికి, మంగాళం మంగాళామాని, బాదాలు తిరేనా నీరీ, నాదీ నీదన్న బేదాము లేక పోయిరి వాదా బేదాము లేకను మోదామై యున్నాదాని, సాదూసజ్జానులకు మంగాళం మంగాళామాని, గాదాలు తీరే బోదాలు, మేదీని నన్నూగూడనపోను ఖర్మాలు॥

6. తప్పుతప్పులులేని, గొప్పసాదనమిదాని, తప్పులు దీర్చి, గురునకు మంగాళం మంగాళామాని వొప్పశావాలు జేసిరి, తప్పూ వొప్పూలు, తప్పించున్నాని, వేడిరీ చిప్పాచినుగులూ, రెండూ గొప్పానదిలోను మునిగి, చిప్పాకు తెలియక ముత్యా మంగాళం మంగాళమాని చెప్పాకపోయినా నీను నిప్పు సిప్పు రు గప్పిన చంద మానాని॥

7. సారా సంసారములోను, ఘోరఖర్మాములన్ని; పారాదు తిన గురునకు, మంగళం మంగళమాని, మీరాగురువు యాజ్ఞకు, దారాపుత్రూలు, లేరని మదిని గోరాకు, కోరకదీర్చె గురుని, జేరి గురు శేవాలన్ని, దారి జూపిన గురునకు, మంగాళా మంగాళం మంగళమాని సారా సంసారము తెలియర ఘోరాఖర్మాలు దూరలు య్యానినమ్మరా॥

8. అండాపిండములన్ని నిండూ పూర్ణములోన ఖండాఖండాములను మంగళం మంగళమాని, యుండిపోయిన వెనుకను, అఖండాముగ నిండి, పరిపూర్ణముండెను, దండిగ గురుస్థాను బట్టి, అండాబయక మెప్పుడు, యుండా జూపీన గురునకు మంగళం మంగళమాని, అండాపిండాను లేవని యుండినా చంత నిండూ పరిపూర్ణమిదిర॥

9. విత్తూలేకాను చెట్టు పొత్తూ పరచిన దెవరో, నిత్యాము గురిని సేవ, మంగళం మంగళామాని, త్సత్తే చిత్తైనా దెరుగారు మత్తూలకెల్ల, నిత్యాము సేవలొందాగు, సత్యామని నమ్మా గురుని, నిత్యాము రాజియ్యబాసు త్సత్తేగురుపాదామూని మంగళం మంగళమాని, నిత్యసేవాలు జేశాను మొత్తామీదంతా, త్సత్తే చిత్తేయునదాను॥

మంగళ హారతి

57. తత్వము

1. అందాము గురుపాదమందూ శిష్యుని సీరసందూ నిల్పిన గూరు వర్యూనాకు, వందానామయ్యా నాచందాము జెప్పినా, సుందారులని మిమ్యూ జెందేముస్వామి, మంగళం మంగళం మాహానుభావ ॥మంగళం॥

2. సృష్టి లేదని నాకూ, మొట్టా మొదట జెప్పి, యిష్టాపడితి నేను సృష్టా మొంది, అష్టఐశ్వర్యాముసిష్టామనినమ్మిన, యిష్టాపడినా వాగి కష్టా మెక్కడిదీ ॥మంగళం॥

3. అంగాలింగము రెండు - సంగాము తానాని, లింగ మెప్పటికైనా భంగమని, రంగైన మేడలో పొంగీతరంగామై, గంగాయెమునుల మద్య లింగామైనావు ॥మంగళం॥

4. చత్తూచిత్తూలు రెండు, నిత్యామనుకున్నాది, మోత్తామిదంతా యీావు త్తదాని, చిత్తుజీవుడు తాను, చత్తుపరమాత్మని, సత్యాము తెలపి అనిత్యాము స్వామి ॥మంగళం॥

5. లోకాలోకములన్ని యేకామైన్ వాని, సాకారమూ వోక పాకాముగా, లేక గల్గిన జగామూకాలై వెల్గిన, యెకాము తెలసీతే లోక మెక్కడిది ॥మంగళం॥

6. యెన్నెన్ని జన్మాము లొచ్చిపోయినగాని, పన్నాబీలమూలో యున్నవాస, మొన్నరాత్రివేళ, నిన్ను గన్నందాకు అన్నావారూ లేక సున్నామెస్వామి ॥మంగళం॥

7. సాకారమూలో నీరాకారమైయున్న, ఆకారము లేక నాకామని రాకపోకలు లేక, లేక గల్గిన జగదారూడవైనీవు, దీరుడైనావో ॥మంగళం॥

8. గురువు శిష్యులు రెండు గురుతొక్కటే జేసి, మరుగు వీడినవాని మార్గమాని, సరగూన వైకుంఠపురమూకు జేరే యీ మార్గంబు దప్పితే మరిలేదు స్వామి ॥మంగళం॥

9. విరివిగ బొబ్బిలి పురమందు వెలసిన, దరరామమూర్తి శ్రీ పాదామూన, మరువాక గురుపాదసిరసందు ధరియించి, ధర రాజయ్యదాసు దండములు స్వామి ॥మంగళం॥

మంగళ హారతి

58. తత్వము

1. హారతూ లివ్వారే గురునకు, మేరు సమానాదీరులని దారి జూపిన ధీరులని మిము జేరితిమి పరదారి దేయని ॥హారతూ॥

2. దండిగా భూమండలంబున, నిండినా నిజగురువులని, అండాము పిండామూ లేదని, ఖండన జేసి అఖండులని ॥హారతూ॥

3. కోరినా మిము జేరినందుకు, దారిజూపిన దాతలని, నారదాది మునీంద్రులందరు జేరి మిము కొనియాడిరని ॥హారతూ॥

4. ఆశపాశామూలు రోసి, కోసి మిము జేరితిమి-దాసదాసాదాసూడనై తద్దాసుడనై, మిము జేరితిమి ॥హారతూ॥

5. మీ సుదర్శన దాసులకు సే, మోస మెవ్వడు, లేదులకుని, వాసనా భవపాశములు యిడదీసే గురువుని జేరినామని ॥హారతూ॥

6. నాటికీ మీనాటికినాగరలు, నేటికైనా దొరుకరనీ, వాటమైనా సూటు యిదియని, దాటించే నిజగురువులని ॥హారతూ॥

7. స్పష్టముగ యీ సృష్టే లేదని, మొట్టమొదటే జెప్పిరని, యిష్టా యిష్టము లేకను, అంతట స్పష్టముగా పరిపూర్ణులని ॥హారతూ॥

8. వాటమూ గుగుకూటము, ముమ్మాటికై విడనాడము – నూటికీ కూటికి గుగువై, దాటించె నిజగురువులని ॥హారతూ॥

9. దీక్షలై బొబ్బిలి పురమున కోరినా నిజగురులనీ దారిగన్నా రాజయ దాసుకు నేరములు యిక లేవుయని ॥హారతూ॥

కాయపుర వర్ణన ప్రారంభం

59. తత్త్వము

1. చరణం: యెంతో వింతై యున్నాదీ కాయాపుర మెంతో బాగై యున్నాది యెంతో వింతై యన్నాదెంతాని యెంతూను, వంతూ కెక్కిన భగవంతూని పురమీాది, యెంతో వింతై యున్నాదీ కామీాపురము యెంతో బాగై యున్నాది.

మూలాముగానాది, కాలామునందుండి వాలాయముగా నాన వాలూగాను, చాలదేసుక మోగ, శాలై విలసిల్లు మోలూ, బళాబాళమెలు, మేలునా మంచి కోట, పట్నపు యోజానాలు, అందున అద్భుతాలు, కోటలు ప్రిహారీలు, తొమ్మిది దర్వాజేలు, పారాలు బేకీలు, కావలి జావానూలు, లోపల మంచి మేలు, దివ్యపు భావానాలు, చక్కని కట్టడలు, మిక్కిలి సౌదామూలు, బొక్కపు స్తంబామూలు, డెబ్బది రెండూ వేలు, గాలీగోపూరాలు–

దేవాలయామూలు, మకరాతోరాణాలు సింహతలాటాలు కుండలి స్నానామూలు, అచ్చట దైనాయాలు, మహింతా భూజాములు, పక్షుల పంజారాలు, మాయామృగామూలు, చక్కని వాసారాలు- వచ్చేటి వస్త్రావూలు, నిచ్చేటి మంచివలు, పొయ్యేటి సర్కుజాలు- ఖర్చుకు అంగడిలు, తిరిగేటి సంగడీలు, యరసి రత్నామూలు తెల్లని బింమూవులు నల్లనినీలామూలు, పచ్చని వజ్రాలు-నాలుగు రత్నామూలు, చర్మపుకుప్యాసాలు, మిక్కిలే మూకాలు యెక్కువ సగాత్రామూలు, ఎక్కువ నారామూలు, దిక్కులక్లేశామూలు- ధర్మపునాడాకాంగా-మర్మపుగేహాయాలు, మిక్కిలి సయోగ్యాగాలు, మతాలు, దీపాంతరమూలు, కూకటియోపాదాలు, కారాళ్ళు, అంగూళ్ళాల్లు గరాళ్ళతో, యెంతో వింతైయున్నది కాయాపురము ఎంతో బాగై యున్నాది.

2. చరణం: శ్రీరమ్యాయుగమాయాదాగీ ప్రరంభన వరాక నత్మ విచారముగ, దరతము గపెద్దా పెరీజయందూస భేరీమృదంగలతో. రాత్రీపగలోకతీరు, తత్వములనైదాను, చోరుల మంచేబారు ద్వారము ముందూవారు-జ్ఞానేంద్రియములతీరు, ఖర్మేంద్రియమల బారు-యీ పణములబూరు దైవ్యముల పాసారు, ఖర్మాల కోతారు, కాయకమూలా పేరు దుర్గుణమూల పోరు, యేనుగు లస్టాబారుగుగారిలా కాతరు రథాల సవ్వారు-లోపలిమాగుతాగు తంబుల యొక్కతీరు-కానీపూసేబూరు, అంబుల యొక్క జోగు సంగము నిబ్రారిగు-చూచేటి బల్పమసారు నమలును మూడు బారు- కోలనుల యంను నీరు, నీరము నందున్నారు, పద్మము లోక్కతీరు, తీరమునంమూవారు వారల యొక్క పేరు పేసుకుతిగ్గ వారు-వాణికిరూపూతీరు, ఒక్కటి బెల్గుడారు, అచ్చనైగయొక్క యొక్కతీరు, కోల్వున పిబూవారు, సరసను అమ్మావారు, తానైదార్లు, యిద్దరు గస్త్రీవారు-తొమ్మిది కాపూవారు, మిక్కిలి గుంపూవారు, వెరిక్కడు పారిచారు అక్కడ సాఘావారు, బాయక మూనిషికారు పరిచారు, తయ్యారు కచేరిలో, యెంతో వింతై యున్నాది కాయాపురము యెంతో బాగై యున్నది.

3. చరణం వేడుక మూడిట కుండలి మధ్యను వాడపీటికి యానాడగను చూడచూడగ ఉన్నాడో లేడో రాత్రి క్రీడ సల్పెటి పెద్దవాడో, లేకను చిన్నావాడో, ఉన్నది చూడాబోడు, యెన్నడు బుట్టీనాడు, యెప్పుడు చావాబోడు. వచ్చేటి వాడూకాడు టక్కులమాయా కాడు చొక్కపు బేరాగాడు యెవ్వరికందాబోడు ఎక్కడా జూడా వాడు బూచులయేకీమీాడు, మాయల వన్నెకాడు, నిర్బలు గన్నాడు మండలమేలువాడు పాపాలా హుజూడు పన్యాల కెలా తోడు అన్నటకీనీజోడు వక్కటిగా యున్నాడు, వుండియు లేసీవాడు లేకనుయున్నావాడు చూడగ పంటివాడు, వానికి దొడ్డపీడు, వీడుకి దొడ్డావాడు.

మంగళం స్వయం ప్రకాశ

మంగళ హారతి 60

1. మంగళం స్వయం ప్రకాశ లింగాభంగం నిర్వికాశ సంగరహిత సర్వప్రకాశము బంగములేకున్నా, శ్రీమంగళ ప్రభూనాకు ॥మంగళం॥

2. సృష్టిపుట్టక ముందు నీవని, యెప్టిలేక నిండినావని అష్టాదళము నీది సత్తాని,స్పష్టముగా యిలయందున నష్టము లేకున్నావని ॥మంగళం॥

3. నిర్వికల్పసమాది నీవని, యుర్వలోపల నిండీనావని, సర్వపాప హరణమని, నిర్వాహించిన చాలు, సర్వము నీదె సత్తని ॥మంగళం॥

4. కంటికి గోచరుడవని, దంటబాయకా యున్నావని, మింటికీ మూలమునీవని, కంటికి మింటికి నంటక, దట్టముగా పూర్ణుడవని ॥మంగళం॥

5. వాసిగా బొబ్బిలీలోను, మోసములేకున్న గురుని ఆశలురోసి గురునిసేవ, జేసితినే, పాదము నేనమ్మిన రాజయదాసుడు ॥మంగళం॥

